1St Year
Happy Work Anniversary.

షణ్ముఖ
RNI : APTEL / 2023 / 89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు        తెలుగు దినపత్రిక

Good for Health
Best for Readers
THE POWER OF PEN RK

సంపుటి : 2  సంచిక : 48  ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్  గురువారం 20 ఫిబ్రవరి 2025  పేజీలు 8  : వెల 5/-  ఒంగోలు

VOLUME : 02 ISSUE : 47 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Thursday 20 February 2025 PAGES : 8 PRICE : 5/-


# వైసీపీలో తలోదారి

ఆమదాలవలస నియోజకవర్గంలో నాటి కాంగ్రెస్ నుండి మొన్నటి వైసీపీ వరకు.. నాకు టిక్కెట్ కావాలే! నాకు టికెట్ కావాలే గోల అనాదిగా వస్తున్నదే! అప్పట్లో ప్రతిఘటన సినిమాలో కోట ఒక డైలాగ్ అన్నారు... హైదరాబాద్ టికెట్ కొనలేనోళ్ళందరు నాకు టికెట్ కావాలి. అన్నోళ్ళే. రేపు ఎన్నికలొస్తే డబ్బులు ఖర్చు పెట్టగలమా! లేదా! అనే ఆలోచన పక్కన పెట్టి వైఎస్ జగన్ బొమ్మెట్టి గెలిచేస్తాం. గెలిస్తే. వాడి మీద, ఈడి మీద గెలిచాం. మినిస్ట్రీ ఇస్తారా అడుగుతారు.ఇప్పుడు అధికారం పోయింది కార్యకర్తలను ఆదుకోవాలి, పార్టీ గడ్డు పరిస్థితిలో ఉంది. రాబోయే ఎన్నికలలో ఎలా గెలుస్తాం అనే సమన్వయ ఆలోచనైతే ఈ ఆమదాలవలస నేతలకు లేదు. తాజాగా కుమారుడికి ఎలాగైనా రాబోయే ఎన్నికలులో టికెట్ ఇప్పించి తన వారసత్వ రాజకీయానికి పునాది వేయాలనే ఆలోచన మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాంది. తనయుడు చిరంజీవి నాగ్ కోసం విశ్వ ప్రయత్నం చేశారు. ఐతే గతంలో అసమ్మతి నేతగా ఉన్న చింతాడ రవి కుమార్ అనే టెక్కలి ఐతం కాలేజ్ ప్రొఫెసర్ని మాజీ సిఎం జగన్ ఇంఛార్జ్ చేశారు. ఇక సీతారాంని పార్లమెంటుకు పంపే ఉద్దేశంతో శ్రీకాకుళం ఇంఛార్జ్ను చేశారు. ఇక్కడ ఆట మొదలు పెట్టారు సీతారాం. రాష్ట్ర కార్యదర్శి పదవితో సరుబుజ్జిలి ఎంపీపీ కిల్లి గోపాల వెంకటసత్యనారాయణను ఆమదాలవలసలో పార్టీ ఆఫీస్ తెరిపించి, అసమ్మతికి బీజం వేశారు.





## మిర్చి రైతుల కోసం
# ఢిల్లీకి చంద్రబాబు

రైతుల లబ్ది కోసమే ఎం.ఎస్.పి.ని ఖరారు చేయలేదు

జగన్ రాజకీయం చేయడం సరికాదు

వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు

**అమరావతి**

కనీస మద్దతు ధర (ఎంఎస్ పీ) ప్రకటిస్తే రైతులు నష్టపోతారు అనే ఉద్దేశ్యంతో మిర్చికి ఇప్పటి వరకూ కనీస మద్దతు ధర ప్రకటించలేదని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. బుధవారం రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ శ్రీలంక, చైనా, మలేషియా తదితర దేశాలకు మన మిర్చి ఎగుమతి అయ్యేదని, అయితే ఆయా దేశాలు సొంతంగా మిర్చి పంట సాగు చేసుకోవడం వల్ల మిర్చి ఎగుమతులు చాలా తగ్గిపోవడం వల్ల మిర్చి రేటు తగ్గిందన్నారు. కానీ ప్రస్తుతం చైనాలో మిర్చి పంట సరిగాలేకపోవడం వల్ల మళ్లీ ఆదేశం మన మిర్చి పంటపై ఆధారపడే పరిస్థితులు - మిగతా3లో

# ప్రకృతి సేద్యానికి అమెరికా సంస్థల సహకారం

- దావోస్‌లో జరిగిన చర్చల్లో భాగంగా ఎపికి వచ్చిన పెగాసస్ క్యాపిటల్ అడ్వైజర్స్, ప్రొడ్యూసర్స్ ట్రస్ట్ సంస్థల ప్రతినిధులు
- ప్రకృతి వ్యవసాయంపై రైతు సాధికార సంస్థతో కలిసి పనిచేసేందుకు త్వరలో ఒప్పందం
- సాగు, ఉత్పత్తి, సాకేంతికత, మార్కెటింగ్ వంటి అంశాల్లో సాయం
- సీఎం చంద్రబాబుతో పెగాసస్ క్యాపిటల్ అడ్వైజర్స్ ట్రస్ట్ సంస్థల ప్రతినిధులు



**అమరావతి**

రాష్ట్ర ప్రభుత్వం ప్రకృతి వ్యవసాయాన్ని పెద్దఎత్తున ప్రమోట్ చేస్తోంది. రాష్ట్రంలో ప్రస్తుతం 5 లక్షల హెక్టార్లలో ప్రకృతి వ్యవసాయం సాగవుతోంది. 2028-29 నాటికి రాష్ట్రంలో 40 లక్షల మంది రైతులను ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లించి..తద్వారా 50 లక్షల ఎకరాల్లో ప్రకృతి సేద్యం సాగయ్యేలా చూడాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ లక్ష్యాన్ని సాధించేందుకు ప్రభుత్వ ఆ దిశగా ప్రయత్నాలు చేస్తోంది. రైతు సాధికార సంస్థ ద్వారా ప్రకృతి సేద్యం వల్ల కలిగే లాభాలను రైతులకు వివరిస్తోంది. మరోవైపు ఈ రంగంలో ఉన్న అవకాశాలను విస్తృతంగా ప్రచారం చేస్తోంది. మరోవైపు రైతుకు అవసరమైన తోడ్పాటును అందించేందుకు వివిధ సంస్థలతో కలిసి పనిచేయనుంది. ఇందులో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇటీవల దావోస్ పర్యటనలో పలు సంస్థలకు రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలను వివరించారు. ప్రకృతి వ్యవసాయంలో ఎపితో కలిసి పనిచేసేందుకు రావాలని పలు సంస్థలను ఆహ్వానించారు. ఈ క్రమంలో నాడు చంద్రబాబుతో భేటీ అయిన పెగాసస్ క్యాపిటల్ అడ్వైజర్స్, ప్రొడ్యూసర్స్ ట్రస్ట్ సంస్థల ప్రతినిధులు ఎపికి వచ్చి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కలిశారు. పెగాసస్ క్యాపిటల్ అడ్వైజర్స్ ఛైర్మన్ క్రేయిగ్ కోగుట్, ఆపరేటింగ్ అడ్వైజర్ గినా మెగ్‌కార్తీ, ప్రొడ్యూసర్స్ ట్రస్ట్ సీఈవో కీత్ అగోడా ముఖ్యమంత్రితో సచివాలయంలో సమావేశం అయ్యారు. దావోస్ సమావేశానికి - మిగతా3లో



# ప్రకటన కంపెనీల ఆగడాలకు ‘మాడా’ చెక్

ప్రకటనదారులకు వాటిని అద్దెకివ్వాలని భావిస్తున్న మాడా

ఖర్చుల తగ్గింపు కోసం నిబంధనలను పక్కనపెడుతున్న కంపెనీలు

సరైన పునాది, ఇనుప చానెల్స్ లేకుండా హోర్డింగుల నిర్మాణం

మాడా నిర్ణయంతో కంపెనీల ఇష్టారాజ్యానికి బ్రేకులు

త్వరలో ముంబైవ్యాప్తంగా సొంత స్థలాల్లో స్వయంగా హోర్డింగుల నిర్మాణం



# ఏపీలో రైతులు బతికే పరిస్థితి లేదు

- చంద్రబాబు ఇప్పటికైనా కళ్లు తెరవాలి
- గుంటూరు మిర్చియార్డుకు కావాలి
- రైతుల కష్టాలు తెలుసుకోవాలి
- వాళ్లకు అండగా నిలబడాలి. లేకుంటే.. రాబోయే రోజుల్లో రైతులకు అండగా వైఎస్సార్‌సీపీ ఉద్యమిస్తుంది

**గుంటూరు**

ఏపీలో ఏ ఒక్క రైతూ సంతోషంగా లేదని, ఈ దీనస్థితికి కూటమి ప్రభుత్వమే కారణమని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం గుంటూరు మిర్చి రైతులకు సంఘీభావం తెలిపిన ఆయన.. అనంతరం మీడియాతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వ నిర్లక్ష్యంతో రైతులు చాలా కష్టాలు - మిగతా3లో

# ఎమ్మెల్యేల శిక్షణ తరగతులు వాయిదా



- ఎప్పుడు నిర్వహించేది తర్వాత తెలియజేస్తామని ప్రభుత్వం వెల్లడి
- ఎమ్మెల్సీ ఎన్నికల దృష్ట్యా ఈ కార్యక్రమం వాయిదా
- బడ్జెట్ సమావేశాలు ఫిబ్రవరి 24వ తేదీ నుంచి ప్రారంభం

**అమరావతి**

ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న నేపథ్యంలో ఎమ్మెల్యేల శిక్షణ తరగతుల కార్యక్రమం వాయిదా పడింది. దీంతో ఈ కార్యక్రమాన్ని ఎప్పుడు నిర్వహించేది తర్వాత తెలియజేస్తామని ప్రభుత్వం వెల్లడించింది. అసలు ఏపీ బడ్జెట్ సమావేశాలు.. ఫిబ్రవరి 24వ తేదీ నుంచి ప్రారంభంకానున్నాయి. ఆ క్రమంలో రెండు రోజుల ముందు అంటే.. ఫిబ్రవరి 22, 23 తేదీల్లో ఎమ్మెల్యేలకు శిక్షణ తరగతులు నిర్వహించాలని అసెంబ్లీ స్పీకర్ సీహెచ్ అయ్యన్నపాత్రుడు నిర్ణయించారు. కానీ ఎమ్మెల్సీ ఎన్నికల దృష్ట్యా ఈ కార్యక్రమాన్ని వాయిదా వేశారు. మరోవైపు ఈ ఎమ్మెల్యేల - మిగతా3లో



# రాష్ట్రాలకు వరద సాయం నిధులు

- 5 రాష్ట్రాలకు రూ.1554.99 కోట్ల అదనపు సాయాన్ని ఆమోదం
- 2024లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణతో పాటు నాగాలాండ్, ఒడిశా, త్రిపుర రాష్ట్రాల్లో సంభవించిన విపత్తులపై సాయంపై నిర్ణయం
- ఏపీ, తెలంగాణలో ఆకస్మిక వరదలు రావడం సహా కొండ చరియలు విరిగి పడటం లాంటి ప్రకృతి విపత్తులు జరిగిన రాష్ట్రాలకు కలిపి నిధులు కేటాయింపు

# ఏపీలో రైతులు బతికే పరిస్థితి లేదు

-మొదటిపేజీ తరువాయి

పడుతున్నారు. ఏ ఒక్క రైతూ సంతోషంగా లేదు. ఏ పంటకూ గిట్టుబాటు లేకుండా పోయింది. దీంతో రైతులు బతికే పరిస్థితి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారాయన. గతంతో వైఎస్సార్‌సీపీ పాలనలో రైతులకు చేసిన మేలును వివరించిన ఆయన.. ఈ కూటమి ప్రభుత్వం రైతుల పాలిట శాపంగా మారిందని మండిపడ్డారు. మా హయాంలో.. రైతులు నష్టపోకుండా గిట్టుబాటు ధర కల్పించాం. రూ.21 వేల నుంచి రూ. 27 వేల దాకా వచ్చేది. పెట్టుబడి సాయం చేసి రైతులకు అండగా నిలిచాం. వైఎస్సార్‌సీపీ హయాంలో రైతే రాజు. కానీ, కూటమి ప్రభుత్వం రైతును దగా చేసింది. ఈ ప్రభుత్వం పెట్టుబడి సాయం సాయం ఇవ్వలేదు. రైతులకు సున్నా వడ్డీ రాని పరిస్థితి నెలకొంది. గతంలో కల్తీ విత్తనాలు అమ్మితే భయపడేవారు. ఇప్పుడు సర్కారే దగ్గరుండి కల్తీ విత్తనాలు అమ్మిస్తోంది. ప్రైవేటు డీలర్లు 500 ఎక్కువ ధరకు ఎరువులు అమ్ముతున్నారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు లభించడం లేదు.

మిర్చి రైతుల అవస్థలను చంద్రబాబు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. రైతులు పండించిన పంటను కూడా అమ్ముకోలేని పరిస్థితి. మిర్చి పంటకు కనీసం రూ.11 వేలు కూడా గిట్టుబాటు ధర లేదు. ఆర్బీకే వ్యవస్థలను నిర్వీర్యం చేశారు. ఈ ఏడాది దిగుబడి కూడా బాగా తగ్గిపోయింది. రైతులను దళారీలకు అమ్మేసే పరిస్థితి కనిపిస్తోంది. ఎరువులను బ్లాక్‌లో కొనాల్సిన పరిస్థితి వచ్చింది. చంద్రబాబు ఇప్పటికైనా కళ్లు తెరవాలి. గుంటూరు మిర్చియార్డుకు కావాలి. రైతుల కష్టాలు తెలుసుకోవాలి. వాళ్లకు అండగా నిలబడాలి. లేకుంటే.. రాబోయే రోజుల్లో రైతులకు అండగా వైఎస్సార్‌సీపీ ఉద్యమిస్తుందని వైఎస్ జగన్ హెచ్చరించారు.

**నినాదాలతో జగన్ ప్రసంగానికి అంతరాయం**

జగన్ గుంటూరు పర్యటన నేపథ్యంలో ఇసుకేస్తే రాలనంత జనం వచ్చారు. మిర్చి యార్డ్ బయటకు వచ్చిన వైఎస్ జగన్ మీడియాతో మాట్లాడుతుండగా .. సీఎం అంటూ నినాదాలతో



ఆ ప్రాంతమంతా మారుమోగిపోయింది. దీంతో ఆయన ఏం మాట్లాడుతున్నారో వినిపించకుండా పోయింది. ఆపై పక్కకు వచ్చిన ప్రజల నినాదాల నడుమే మీడియాతో బిగ్గరగా మాట్లాడాల్సి వచ్చింది.

**బాబూ మీరు చేస్తున్నది కరెక్టేనా?: వైఎస్ జగన్**

వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి గుంటూరు పర్యటనకు కూటమి ప్రభుత్వం అడుగడుగునా ఆటంకాలు కలిగించింది. ఆయన పర్యటన సందర్భంగా ఎక్కడా పోలీసులు కనిపించలేదు. ఈ నేపథ్యంలో కూటమి సర్కార్‌పై వైఎస్ జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్ష నేతకు భద్రత కూడా ఇవ్వరా?. మీరు చేస్తున్నది కరెక్టేనా చంద్రబాబు? అని ప్రశ్నించారు.

వైఎస్ జగన్ బుధవారం గుంటూరు మిర్చి యార్డులో రైతులను కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు. రైతుల వద్దకు వెళ్తున్న సమయంలో పోలీసుల సెక్యూరిటీ లేకపోవడంతో జనసందోహం మధ్యే ఆయన వారిని కలిశారు. అనంతరం, వైఎస్ జగన్ మీడియాతో మాట్లాడుతూ.. 'రాష్ట్రంలో ఎల్లకాలం మీ ప్రభుత్వం ఉండదు. విపక్షంలో మీరు ఉన్నప్పుడు భద్రతా ఇలాగే తీసేస్తే ఎలా ఉంటుంది చంద్రబాబు?. ప్రతిపక్ష నేతకు భద్రత కూడా ఇవ్వరా?. మీరు చేస్తున్నది కరెక్టేనా చంద్రబాబు?. విపక్ష నేత రైతులతో మాట్లాడేందుకు వస్తే పోలీసు భద్రత కూడా ఇవ్వరా? అని ప్రశ్నించారు.

అంతకుముందు.. వైఎస్ జగన్ పర్యటన సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి హెూదా, పైగా జెడ్‌ప్లస్ కేటగిరీ భద్రత ఉన్నా ఆయనకు పోలీసుల తరఫున కనీస భద్రత కూడా కల్పించలేదు. పర్యటన కొనసాగిన దారిలో పెద్దగా పోలీసులు ఎక్కడా కనిపించలేదు. పైగా ఎక్కడా ట్రాఫిక్ క్లియర్ చేయలేదు. వైఎస్ జగన్‌ను చూసేందుకు, ఆయనను కలిసేందుకు మిర్చి యార్డ్ వద్దకు భారీగా ప్రజలు తరలిరావడంతో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.

# మిర్చి రైతుల కోసం డిల్లీకి చంద్రబాబు

-మొదటిపేజీ తరువాయి

ఏర్పడ్డాయని, ఫలితంగా మిర్చి ధరలు భారీగా పెరిగే పరిస్థితులు నెలకొన్నాయని మంత్రి తెలిపారు. ఇటు వంటి పరిస్థితుల్లో ప్రభుత్వం మిర్చికి కనీస మద్దతు ధర ప్రకటించినట్లైతే రైతులు పెద్ద ఎత్తున నష్టపోయే అవకాశం ఉన్నందున, ప్రభుత్వం ఇప్పటి వరకూ మిర్చి పంటకు కనీస మద్దతు ధర ప్రకటించలేదని మంత్రి తెలిపారు. లాభదాయ కతను దృష్టిలో పెట్టుకుని రైతులు కొంతమంది పత్తి, మొక్కజొన్న, కందులు తదితర ప్రత్యామ్నాయ పంటలు వైపు మారటం వల్ల ఈ ఏడాది దాదాపు 2 లక్షల ఎకరాల్లో మిర్చి సాగు తగ్గిందన్నారు.

రాష్ట్రంలోని మిర్చి రైతులకు సాధ్యమైనంత మేర సహకరించాలని, ప్రస్తుతం ఉన్న కేంద్రం మద్దతు ధరను కూడా పెద్ద ఎత్తున పెంచాలని కోరేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేడు డిల్లీ వెళుతున్నా రన్నారు. ఈ విషయంలో కేంద్రానికి ఇప్పటి వరకూ నాలుగు లేఖలు రాష్ట్ర ముఖ్యమంత్రి వ్రాయడం జరిగిందన్నారు. ఈ విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కేంద్ర మంత్రుల బృందంతో చర్చించనున్నారని, చర్చల ఫలితాలు ఆశాజనకంగా ఉంటాయనే ఆశాభావాన్ని మంత్రి వ్యక్తం చేశారు. అయితే ఈ విషయాలను అన్నింటినీ వక్రీకరిస్తూ ప్రధాన ప్రతిపక్ష పార్టీ నాయకుడు రాజకీయం చేస్తూ తమ ప్రభుత్వంపై బురద జల్లే విధంగా ప్రయత్నించడం ఎంతో విడ్డూరంగా ఉందన్నారు.



మిర్చి రేటు రూ.13 వేలకు పడిపోయిందని ఆరోపిస్తున్నా రని, అయితే గత పదేళ్లలో మిర్చి ధరలు పరిశీలిస్తే అత్యధికంగా రూ.13,600 లు మాత్రమే ఉందని ఆయన తెలిపారు. కేవలం గత రెండేళ్లు మాత్రమే అంతర్జాతీయంగా కొన్ని కారణాలు వల్ల మిర్చి రైతుకు రూ.20వేల ధర పలికిందన్నారు. రాష్ట్ర జనాభాలో దాదాపు 70 శాతం జనాభాకి ప్రధాన జీవనోపాధిగా ఉన్న వ్యవసాయ అనుబంధ రంగాలను గత ప్రభుత్వ హయాంలో పూర్తిగా నిర్వీర్యం చేసిన వ్యక్తి ఇప్పుడు ఈ విధంగా మాట్లాడటం ఎంతో ఆశ్చర్యంగా ఉందన్నారు. భూసార పరీక్షలను పూర్తిగా నిలిపివేయడమే కాకుండా, వ్యవసాయ యాంత్రీకరణ క్రింద ఒక్క పైసాకూడా కేటాయించలేదన్నారు. బిందు సేద్యాన్ని ప్రోత్సహించే విధంగా డ్రిప్ , స్ప్రింక్లర్లను ఏఒక్కరికీ పంపిణీచేయలేదన్నారు. దాదాపు రూ.1600 కోట్లు మేర ధాన్యం కొనుగోలు బకాయిలను పెట్టిపోతే, తాము అధికారంలోకి వచ్చిన వెంటే రైతులకు ఆ సొమ్మును చెల్లించడం జరిగిందన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ సంచాలకులు ఢిల్లీరావు, మార్కెటింగ్ శాఖ సంచాలకులు మరియు రైతు బజార్ల సి.ఇ.ఓ. విజయ సునీత ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# వైసీపీలో తలోదారి

**శ్రీకాకుళం :** ఆమదాలవలస నియోజకవర్గంలో నాటి కాంగ్రెస్ నుండి మొన్నటి వైసీపీ వరకు.. నాకు టిక్కెట్ కావాలే! నాకు టికెట్ కావాలే గోల అనాదిగా వస్తున్నదే! అప్పట్లో ప్రతిఘటన సినిమాలో కోట ఒక డైలాగ్ అన్నారు... హైదరాబాద్ టికెట్ కొనలేనోళ్ళందరు నాకు టికెట్ కావాలి. అన్నోళ్ళే. రేపు ఎన్నికలొస్తే డబ్బులు ఖర్చు పెట్టగలమా! లేదా! అనే ఆలోచన పక్కన పెట్టి వైఎస్ జగన్ బొమ్మెట్టి గెలిచేస్తాం. గెలిస్తే. వాడి మీద, ఈడి మీద గెలిచాం. మినిస్ట్రీ ఇస్తారా అడుగుతారు.ఇప్పుడు అధికారం పోయింది కార్యకర్తలను ఆదుకోవాలి, పార్టీ గడ్డు పరిస్థితిలో ఉంది. రాబోయే ఎన్నికలలో ఎలా గెలుస్తాం అనే సమన్వయ ఆలోచనైతే ఈ ఆమదాలవలస నేతలకు లేదు. తాజాగా కుమారుడికి ఎలాగైనా రాబోయే ఎన్నికలులో టికెట్ ఇప్పించి తన వారసత్వ రాజకీయానికి పునాది వేయాలనే ఆలోచన మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాంది. తనయుడు చిరంజీవి నాగ్ కోసం విశ్వ ప్రయత్నం చేశారు. ఐతే గతంలో అసమ్మతి నేతగా ఉన్న చింతాడ రవి కుమార్ అనే టెక్కలి ఐతం కాలేజ్ ప్రొఫెసర్ని మాజీ సిఎం జగన్ ఇంఛార్జ్ చేశారు. ఇక సీతారాంని పార్లమెంటుకు పంపే ఉద్దేశంతో శ్రీకాకుళం ఇంఛార్జ్‌ను చేశారు. ఇక్కడ ఆట మొదలు పెట్టారు సీతారాం. రాష్ట్ర కార్యదర్శి పదవితో సరుబుజ్జిలి ఎంపీపీ కిల్లి గోపాల వెంకటసత్యనారాయణను ఆమదాలవలసలో పార్టీ ఆఫీస్ తెరిపించి, అసమ్మతికి బీజం వేశారు.

కలివరం పంచాయతీ సర్పంచ్ గా కొర్లకోట సనపల లక్షన్నాయుడు.. టీడీపీ లీడర్ అల్లుడు తమ్మయ్యపేట గ్రామం




కోట గోవింద రావు కూడా మెయిన్ రోడ్డులో వైసిపి ఆఫీసు జిల్లా వైసిపి అధికారప్రతినిధి హోదాలో ఏర్పాటు చేసి కుమారుడుతో సజ్జల, విజయసాయి. జగన్ ని అడపా దడపా కలుస్తూ నేను రెడీ అంటున్నారు. మాజీ ఎమ్మెల్యే బొడ్డేపల్లి సత్యవతి మాదిరిగా కాంగ్రెస్ ను వీడి ఆ కుటుంబంతో విభేదించి ఆగర్భ రాజకీయ శత్రువైన తమ్మినేనికి మున్సిపల్లో వెన్ను దన్నుగా నిలిచిన బొడ్డేపల్లి రమేష్ కుమార్ కూడా ఇంచార్జ్ పదవి ఆశించి తాను కూడా ఎన్నికలకు సై అంటున్నారు. గత ఎన్నికలలో పార్టీని వీడి స్వతంత్ర అభ్యర్థిగా 10 వేల ఓట్లు పొందిన సువ్వారి గాంధీ మళ్లీ వైసీపీలోకి కిల్లి జోక్యంతో ఎంట్రీ ఇస్తారని ప్రచారం జరుగుతోంది. కిల్లి ఒక్క సరుబుజ్జిలికి ఆమదాలవలస మునిసిపల్లో మాత్రమే ప్రభావం చూపిస్తారు. చింతాడ మునిసిపల్ బూర్జ సరుబుజ్జిలిలో ప్రభావం చూపిస్తారు. ఇక తమ్మినేని సీతారాం ఆమదాలవలసలో తనకంటూ ఒక వర్గం అభిమానులు ఐతే ఉన్నారు. కుమారుడు చిరంజీవి అందరితో తండ్రి మార్క్ తో వెళుతున్నా.. ఈయనపై కూడా ఆ ప్రచారం ఉంది. అధిష్టానం మాత్రం ఎట్టి పరిస్థితిల్లోనూ పార్లమెంట్ స్థానంలో తమ్మినేని ద్వారా కింజరాపు కోట గోడలు బద్దలు కొట్టించాలని భావిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. కులం కార్డుతో దువ్వాడ, పేరాడలతో భంగ పడ్డా ఎలాగైనా సీతారాంతో ఆ కోరిక నెరవేర్చు కోవాలనే సంకల్పంతో వైసీపీ ఉంది.అసెంబ్లీ సీటుపై ఉన్న ఇష్టం పార్లమెంట్ స్థానంపై లేదు. అధిష్టానం కాదు అంటే కొడుకుకి అసెంబ్లీ సీటు, తాను ఎంపీగా పోటీ చేసే ప్రతి పాదన సిద్ధం చేస్తున్నారు. అధిష్టానం కాదు అంటే కిల్లి పేరు అసెంబ్లీకి సిఫార్సు చేసేలా పావులు కదుపు తున్నారు. టీడీపీ ఇక్కడ బలంగా వున్న జెన్కో పవర్ ప్లాంట్ నెత్తిన పెట్టుకుని వివాదాలను కొని తెచ్చుకోవటం వైసిపికి లాభం చేకూర్చింది టీడీపీ అధిష్టానం. ఇప్పటికే ఒంటరిగా పోరాటం చేస్తూ ముందుకు పోయే కూన వైసిపికి పని కల్పించారు. ఇటీవల వైసిపి సానుభూతి పరులు జొన్నవలస, నెల్లిపర్తి గ్రామస్తుల ఇళ్ల కూల్చివేతను వైసీపీ తమ ఖాతాలో వేసుకుంది. ఈ అసమ్మతితో పంచ పాండవు లోయుద్ధం మొదలయ్యింది అనే పరిస్థితి కనిపిస్తోంది. 33వేల భారీ మెజారిటీతో ఓడిపోయినా ఈ అసమ్మతి కుంపటి ఏంటో అర్థం కావటం లేదు అని వైసీపీ కార్యకర్తలు అంటున్నారు

## ఎమ్మెల్యేల శిక్షణ తరగతులు వాయిదా

-మొదటిపేజీ తరువాయి

శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కావాలంటూ లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను స్పీకర్ అయ్యన్నపాత్రుడితోపాటు డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు స్వయంగా కలిసి ఆహ్వానించారు. అలాగే మాజీ ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడును సైతం వారు ఆహ్వానించారు. అయితే ఎమ్మెల్సీ ఎన్నికల దృష్ట్యా ఈ కార్యక్రమం వాయిదా పడింది. ఇక అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ఫిబ్రవరి 24వ తేదీ నుంచి ప్రారంభంకానున్నాయి. ఈ సమావేశాల్లో భాగంగా మార్చి 3వ తేదీన రాష్ట్ర బడ్జెట్‌ను.. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ అసెంబ్లీలో ప్రవేశపెట్టనున్నారు. తెలుగు రాష్ట్రాల్లో మొత్తం ఆరు ఎమ్మెల్సీ పదవులకు ఎన్నికలు జరగనున్నాయి. ఇవి ఫిబ్రవరి 27న ఎన్నిక జరగనుంది. వీటి ఫలితాలు మార్చి 3వ తేదీన వెలువడనున్నాయి.

## ప్రకృతి సేద్యానికి అమెరికా సంస్థల సహకారం



-మొదటిపేజీ తరువాయి

కంటిన్యూ మీటింగ్‌గా జరిగిన నేటి సమావేశంలో రానున్న రోజుల్లో కలిసి పనిచేసే అంశాలపై చర్చించారు. ప్రకృతి వ్యవసాయం, భిన్నమైన వాతావరణాన్ని తట్టుకోగల పంటలను అందించడం, రైతు నుండి వినియోగదారు వరకు ఎండ్-టు-ఎండ్ అనుసంధాన వ్యవస్థను రూపొందించడం, మార్కెట్ డెవలప్‌మెంట్, ఫైనాన్సింగ్, డేటా మేనేజ్‌మెంట్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటు చేయడంపై ఈ సంస్థలు సహాయపడనున్నాయి. పబ్లిక్, ప్రైవేట్ సంస్థల నుంచి ఆర్థిక సాయాన్ని అందిచేందుకు సహకారాన్నిస్తాయి. ప్రకృతి వ్యవసాయ పర్యావరణ వ్యవస్థ కోసం ఆంధ్రప్రదేశ్‌ను గ్లోబల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌గా ప్రమోట్ చేస్తాయి. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ సంస్థ అయిన రైతు సాధికార సంస్థతో పెగాసస్ క్యాపిటల్ అడ్వైజర్స్, ప్రొడ్యూసర్స్ ట్రస్ట్ సంస్థలు ఎంవోయూ చేసుకోనున్నాయి. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రంలో అవకాశాలను, రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలను, ప్రస్తుత పరిస్థితులను ఆ సంస్థల ప్రతినిధులకు వివరించారు. ప్రజల ఆహార అలవాట్లు మారుతున్నాయని....ఆరోగ్యంపై శ్రద్ధపెరుగుతోందని అన్నారు. తాము తీసుకునే ఆహారంపై వారు అవగాహన కోరుకుంటున్నారని అన్నారు. రానున్న రోజుల్లో ఆహార ఉత్పత్తుల సర్టిఫికేషన్, ట్రేసబులిటీ అనేది కీలకం కానుందని అన్నారు. ఆ దిశగా తాము రైతులను, ఉత్పత్తి దారులను ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. ప్రకృతి సేద్యం తన కల అని చెప్పిన సిఎం....రైతుల్లో చైతన్యం తెచ్చి అనుకున్న లక్ష్యాలను సాధిస్తాం అని అన్నారు. దీనికి సహకరించాల్సిందిగా ఆ సంస్థల ప్రతినిధులను కోరారు.

## టెక్నాలజీ అభివృద్ధి చెందినా..
## ఏఐ వచ్చినా.. మనల్ని నడిపేది దేవుడే

**తిరుపతి, ఫిబ్రవరి 19:** టెక్నాలజీ ఎంత అభివృద్ధి చెందినా.. ఏఐ వచ్చినా మనల్ని నడిపేది మాత్రం దేవుడేనని ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. తిరుపతి వేదికగా జరుగుతోన్న ఇంటర్నేషనల్ టెంపుల్స్ కన్వెన్షన్ అండ్ ఎక్స్‌పోలో బుధవారం మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ.. ఎన్టీఆర్ తిరుమలలో అన్నదానం ప్రారంభించారని.. సీఎం నారా చంద్రబాబునాయుడు ప్రాణ దానము ప్రారంభించారని గుర్తు చేశారు. పిల్లలకు ఫోన్లు ఐపాడ్‌లు ఇచ్చి పుస్తకాలకు దూరం చేస్తున్నామని ఈ సందర్భంగా ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అయితే తన కుమారుడు దేవాన్ష్‌కు మాత్రం సెల్ ఫోన్ ఇవ్వడం లేదని.. దేవుడు పుస్తకాలు ఇస్తున్నామన్నారు. మన దేవుళ్ల గురించి మన పిల్లలకు చెప్పాల్సిన బాధ్యత మనపై ఉందని స్పష్టం చేశారు. దేశ ప్రధాని వసుదైక కుటుంబం గురించి ఇచ్చిన పిలుపు ఆదర్శప్రాయమైనదని అభివర్ణించారు. అందరూ కలిసి మన సంస్కృతిని కాపాడాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అయితే వాట్సప్ ద్వారా ఆలయాల్లో సేవలు పొందేలా ఏపీలో సేవలు ప్రారంభించామని మంత్రి నారా లోకేష్ వివరించారు. ఇక ఆలయాలు, ఆలయాల్లో పని చేసే ఉద్యోగుల జీవితాల్లో వెలుగుల కోసం చంద్రబాబు నాయుడు అనేక చర్యలు చేపట్టారన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న దేవాదాయ శాఖ మంత్రుల సమావేశంలో ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని ఆయన నొక్కి చెప్పారు. ఆలయాల ఉన్నతి కోసం ఒకరి నుంచి ఒకరు నేర్చుకోవాలన్నారు. అలాగే తిరుమలలో శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తులు బారులు తీరకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. తిరుమలలో టికెట్ బుకింగ్, ఆలయ సర్వీసులు మరింత సరళతరం చేస్తామన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఆన్‌లైన్ సేవలు అందుబాటులోకి వచ్చాయని, భక్తులను ఆలయాలకు మరింత చేరువ చేసే దిశగా చర్యలు చేపడతామని స్పష్టం చేశారు. డ్రోన్లు, ఏఐ వినియోగం ద్వారా భక్తుల రద్దీ నియంత్రణకు చర్యలు తీసుకుంటామన్నారు. తిరుపతి ఘటన దృష్ట్యా భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలని సీఎం ఆదేశించారని తెలిపారు. ఈ ఎక్స్‌పోలో భాగంగా నిపుణుల మధ్య ఆలయాలపై చర్చలు, వర్క్‌షాపులు నిర్వహించారు. మరోవైపు మంత్రి నారా లోకేష్ తిరుపతిలో బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం మల్టీ పర్పస్ ఇండోర్ స్టేడియం ప్రారంభించారు. అనంతరం విద్యార్థినులతో నారా లోకేష్ ముఖా ముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే పార్టీ కార్యకర్తలతో సైతం ఆయన సమావేశమయ్యారు.

## హామీల అమలు కోసం క్యాలెండర్

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ లో టీడీపీ కూటమి ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు సిద్ధమవుతుంది. వరసగా హామీలను అమలు చేయాలని నిర్ణయించింది. వచ్చే నెల నుంచి ఇక సూపర్ సిక్స్ హామీల అమలు నెలకొకటి అమలు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయించారు. ఎన్నికల వేళ హామీ ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడంతో ప్రజల్లో కొంత అసంతృప్తి పెరిగింది. కేవలం రాజధాని నిర్మాణాలకు మాత్రమే ప్రాధాన్యత ఇస్తున్నారని, తమ గోడును పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. స్థానిక నేతల వద్ద కూడా ప్రజలు ఇదేరకమైన అభిప్రాయాన్ని వెళ్ల గక్కుతుండటంతో ఇక వరసగా హామీలు అమలు చేయాలని నిర్ణయించారు.ముందుగా మార్చి నెల నుంచి అంటే ఉగాది నాటి నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని అమలు చేయనున్నారు. దీనికి సంబంధించి విధివిధానాలను రూపొందించాలని ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రవాణా శాఖ అధికారులను ఆదేశించారు. అదే సమయంలో ఇతర రాష్ట్రాల్లో అనుసరించే పద్ధతులను అధ్యయనం చేసి వచ్చిన మంత్రుల కమిటీ కూడా ప్రభుత్వానికి నివేదిక అందించింది. అయితే జిల్లాల వరకే ఉచిత బస్సు ప్రయాణాన్ని పరిమితం చేస్తే పెద్దగా భారం పడదని నివేదికలో పేర్కొనడంతో ఆ దిశగా అమలు చేయాలని నిర్ణయించారు. ఉగాది రోజు చంద్రబాబు నాయుడు ఈ పథకాన్ని ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నారు. ఒక కుటుంబంలో ఎంత మంది పిల్లలు విద్యను అభ్యసిస్తున్నా వారికి ఏడాదికి పదిహేను వేల రూపాయలు చెల్లించాలని నిర్ణయించారు. ఏప్రిల్ నెల నుంచి ఈ పథకం మొదలయ్యే అవకాశాలున్నాయి. అయితే లబ్దిదారుల ఎంపిక ఏ విధంగా ఉండాలన్న దానిపై కూడా ఇప్పటికే క్లారిటీకి వచ్చారు. ఆధార్ కార్డుతో పాటు తెలుపు రంగు రేషన్ కార్డు ఉన్న వారికి ఈ పథకం అమలు చేయనున్నారని తెలిసింది. ఇప్పటికే దీనికి సంబంధించిన లబ్దిదారుల జాబితాను తయారు చేసే పనిలో అధికారులు ఉన్నారు. ఎంత మంది ఉన్నా అందరికీ ఇస్తామని చెప్పడంతో అది మరింత భారం కాకుండా కొన్ని నిబంధనలు రూపొందించేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు.. ఈ పథకం కింద ఏడాదికి ఇరవై వేల రూపాయలు ఇస్తామని ఎన్నికలకు ముందు చంద్రబాబు నాయుడు ప్రకటించారు. కూటమి పార్టీల మ్యానిఫేస్టోలో కూడా పెట్టారు.

షణ్ముఖ వెలుగు
ePaper
www.shanmukhavelugu.com
3 | 20.02.25 గురువారం




## ఆంధ్రప్రదేశ్ ఎడిటర్స్ అండ్ జర్నలిస్ట్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా ఉబ్బా అశోక్ బాబు ఎన్నిక

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 19)

ఆంధ్రప్రదేశ్ ఎడిటర్స్ అండ్ జర్నలిస్ట్ నూతన అధ్యక్షునిగా ఉబ్బా అశోక్ బాబు ఎన్నికయ్యారు. బుధవారం ఉదయం 11 గంటలకు స్థానిక మీడియా కెమెరామెన్ అసోసియేషన్ భవనంలో ఆంధ్రప్రదేశ్ ఎడిటర్స్ అండ్ జర్నలిస్ట్ యూనియన్ ప్రకాశం జిల్లా శాఖకు నూతన అధ్యక్షుడిని ఎన్నికలు జరిగాయి. ఎన్నికలో ఉబ్బా అశోక్, టీ శైలజ, ఎన్ సాయిష్‌రెడ్డి అధ్యక్ష స్థానానికి పోటీ చేయగా ఈ పోటీలో మెజారిటీ ఓట్లు ఉబ్బా అశోక్ బాబుకి రావడంతో ఏపీఈజేయు ప్రకాశం జిల్లా నూతన అధ్యక్షుడిగా ఉబ్బా అశోక్ బాబు (తరువాయి 4లో...)

షణ్ముఖ
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

# నాటుసారా రహితంగా మార్చడంపై ప్రభుత్వం దృష్టి



### ఎక్సైజ్, గనులు, భూగర్భవనరుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 19)

రాష్ట్రాన్ని నాటుసారా రహితంగా మార్చడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని ఎక్సైజ్, గనులు, భూగర్భవనరుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర చెప్పారు. ఇందుకోసమే ' నవోదయం – 2.0 ' కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. నాటు సారా తయారీ, వినియోగాన్ని నిర్మూలించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ' నవోదయం – 2.0 ' రాష్ట్రస్థాయి కార్యక్రమాన్ని బుధవారం ఒంగోలులోని పోలీస్ పరేడ్ గ్రౌండ్లో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులను ఉద్దేశించి మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ ప్రకాశం జిల్లాలో ప్రారంభించిన ప్రతి కార్యక్రమం గ్రాండ్ సక్సెస్ అవుతున్నట్లు చెప్పారు. అందుకే ఈ కార్యక్రమాన్ని కూడా ఒంగోలులో ప్రారంభించాలని నిర్ణయించామన్నారు. మన దేశానికీ, రాష్ట్రానికీ యువతే అంత్యంత ముఖ్యమైన సంపద అని మంత్రి వ్యాఖ్యానించారు. వారిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలు, ప్రజలపై ఉందన్నారు. గతంలో 2016లో నవోదయం కార్యక్రమంతో దాదాపు 10 జిల్లాల్లో నాటు సారాను నిర్మూలించామని చెప్పారు. ఆర్థికంగా, ఆరోగ్యపరంగా పేదలు చితికిపోకూడదన్న లక్ష్యంతోనే మరోసారి నవోదయం కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. గంజాయి, డ్రగ్స్, నాటుసారా విషయంలో యువత అప్రమత్తంగా ఉండాలని మంత్రి పిలుపునిచ్చారు. కల్తీ మద్యాన్ని నిషేధించి పాత బ్రాండ్లను పునరుద్ధరించామని, మద్యం తయారీ పై ప్రత్యేక నిఘా పెట్టి 12 రకాల పరీక్షలు చేసిన తర్వాతనే షాపులకు తరలించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. మరోవైపు గంజాయి, డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాలపై ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు అక్రమ రవాణాను అడ్డుకునేలా ఈగల్ టీమ్స్ ఏర్పాటు చేశామన్నారు. గంజాయి, డ్రగ్స్ ఎక్కడ కనిపించినా, ఎక్కడ అమ్మకాలు జరుగుతున్నా 14405, 1972 నంబర్లకు కాల్ చేసి సమాచారం అందించాలని మంత్రి పిలుపునిచ్చారు. ఆరు నెలల్లో నూరు శాతం గంజాయి రహిత రాష్ట్రంగా ఏపీని తయారు చేసేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తున్నామన్నారు. గంజాయి, డ్రగ్స్, నాటు సారా వినియోగం వలన కలిగే దుష్ప్రభావాలపై గ్రామస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పిస్తామని మంత్రి చెప్పారు. అభివృద్ధి పరంగానూ రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో అమరావతి, పోలవరం ప్రాజెక్టులకు భారీగా నిధులు కేటాయించుకున్నామని చెప్పారు. నీటి వనరులను సమర్థంగా వినియోగించుకోవడం ద్వారా రాష్ట్రాన్ని సశ్యశ్యామలం చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పెట్టుబడులను ఆహ్వానించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పడుతున్న శ్రమను ప్రతి ఒక్కరూ గుర్తించాలని ఆయన అన్నారు. ఇప్పటికే గృహ నిర్మాణం, గుంతలు రహిత రోడ్లు, ఉద్యోగ, ఉపాధి పై ప్రత్యేక కార్యాచరణ ప్రకటించామని, తాజాగా రాష్ట్రాన్ని నవోదయం వైపు అడుగులు వేయించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని మంత్రి వివరించారు. సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయ స్వామి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌ను నాటుసారా, డ్రగ్స్, మాదకద్రవ్యాల రహిత రాష్ట్రంగా మార్చాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి , ఎక్సైజ్ శాఖ మంత్రి పని చేస్తున్నారని అన్నారు. అందుకే ప్రత్యేకంగా ఈగల్ వ్యవస్థను ఏర్పాటు చేసి బడ్జెట్లో రూ.100 కోట్లను కేటాయించినట్లు చెప్పారు. యువత నిర్వీర్యం కాకూడదనే ఆలోచనతోనే ప్రభుత్వం ఇన్ని చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఎక్సైజ్ అధికారులు కూడా ఇదే స్ఫూర్తితో క్షేత్రస్థాయిలో పనిచేయాలని ఆయన చెప్పారు. గత ఐదేళ్లలో మారుమూల ప్రాంతాల్లోని కాలేజీలలో కూడా డ్రగ్స్ దొరికిన సందర్భాలు ఉన్నాయని, ఈ పరిస్థితిని సమూలంగా మార్చడం పై దృష్టి సారించాలని ఆయన దిశానిర్దేశం చేశారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు మాట్లాడుతూ మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని, తమపై తల్లిదండ్రులు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని వారికి సూచించారు. జిల్లాలో ఏ రూపంలోనూ మాదకద్రవ్యాలు లేకుండా చేసేలా చర్యలు చేపట్టిన అధికార యంత్రాంగానికి సహకరించాలని విద్యార్థులకు చెప్పారు. మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ పశ్చిమ ప్రాంతంలోని మారుమూల గిరిజన ప్రాంతాలలో నాటుసారా తయారీని పూర్తిస్థాయిలో నిర్మూలించడం పై ప్రభుత్వం దృష్టి సాధించిందన్నారు. డ్రగ్స్ , నాటు సారా తయారీ, వినియోగాన్ని గుర్తిస్తే ఆ సమాచారాన్ని అధికారులకు తెలియజేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. సంతనూతలపాడు ఎమ్మెల్యే విజయ్‌కుమార్ మాట్లాడుతూ మాదకద్రవ్యాలు, నాటు సారా వినియోగం వలన కలిగే అనర్థాలపై విద్యార్థి దశ నుంచే అవగాహన కలిగి ఉండాలని అన్నారు. భవిష్యత్తు ఆశలను , ఆరోగ్యాన్ని డ్రగ్స్, నాటు సారా దెబ్బతీస్తాయని చెప్పారు. దర్శి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యంపై శ్రద్ధతోనే ప్రభుత్వం నాటుసారా, ఇతర డ్రగ్స్ ను నిర్మూలించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు. మన ఆరోగ్యం, మన కుటుంబ సభ్యుల ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుందన్నారు. దేశ భవిష్యత్తుకు ఆధారమైన యువత నాటు సారా, డ్రగ్స్ వినియోగానికి దూరంగా ఉండాలని ఆమె పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ నాటు సారా, గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల వినియోగం వలన కలిగే దుష్ప్రభావాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. వీటికి బానిసలుగా మారి భవిష్యత్తును, ఆరోగ్యాన్ని పాడుచేసుకోవద్దని సూచించారు. అటవీ ప్రాంతాలలో నాటుసారా తయారీ కాకుండా సిబ్బంది మరింత దృష్టి సారించి నాటుసారా రహిత జిల్లాగా ప్రకాశం జిల్లాను మొదటి స్థానంలో నిలిపేందుకు అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని ఆమె పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ మాట్లాడుతూ నాటుసారాను తయారు చేయటం, అమ్మటం, సేవించడం, దాని వలన కలిగే అనర్థాలు తెలియకుండా చాలామంది ప్రజలు అనారోగ్యపాలు అవ్వటం,ఇబ్బందులు గుర్తించి నాటుసారా సమూలంగా నిర్మూలించాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నవోదయం 2.0 కార్యక్రమం చేపట్టిందన్నారు. నాటుసారా వల్ల ప్రజలు అనారోగ్యం బారిన పడి ప్రాణాలు కోల్పోవడం, అవయవాలు చెడిపోవడం (తరువాయి 4లో...)






# రైతు ద్రోహి, దళిత ద్రోహి జగన్

దళితుడిని కిడ్నాప్ చేసిన వంశీకి పరామర్శలా
వైసీపీ హయాంలో రైతుల ఆత్మహత్యలలో దేశంలో మూడో స్థానం
రైతులను అన్ని విధాలా ఆదుకుంటుంది కూటమి ప్రభుత్వం
ప్రశాంతమైన రాష్ట్రంలో చిచ్చుపెట్టేందుకే గుంటూరు మిర్చి యార్డులో సభలు
ఎన్నికల కోడ్‌ను అతిక్రమించిన జగన్,
అతని అనుచరులను జైల్లో పెట్టాలి
గత ప్రభుత్వ మద్యం పాలసీ పై సిట్ వేసినందుకే
తాడేపల్లి ప్యాలెస్‌లో ఫైళ్లు దగ్ధం
జగన్ పై మంత్రులు కొల్లు, డోలా ఫైర్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 19)

జగన్ రైతు ద్రోహి అని, దళిత ద్రోహి అని, అభివృద్ధిని నిరోధకడు అని రాష్ట్ర మంత్రులు కొల్లు రవీంద్ర, డోలా బాల వీరాంజనేయ స్వామి ధ్వజమెత్తారు. ఒంగోలులోని టిడిపి కార్యాలయంలో బుధవారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ గత ముఖ్యమంత్రి పాపాలకు ప్రజలు తగిన తీర్పు ఇచ్చి 11 సీట్లకే పరిమితం చేసి తగిన బుద్ధి చెప్పారని అన్నారు. వైసిపి పార్టీకి చెందిన జైలులో ఉన్న దళితున్ని ఒకరిని పరామర్శించని జగన్, దళితున్ని కిడ్నాప్ చేసి బెదిరించిన (తరువాయి 4లో...)

# మీకు ఎల్లవేళలా రుణపడి ఉంటా

### దామచర్ల కుటుంబాన్ని 40ఏళ్లుగా ఆదరిస్తూనే ఉన్నారు
### ఏపీ మారి టైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య

(షణ్ముఖ వెలుగు, మద్దిపూడి, ఫిబ్రవరి 19)



కొండపి నియోజకవర్గంలోని మద్దిపూడి మండలంలో దామచర్ల కుటుంబాన్ని 40 సంవత్సరాలుగా ఆదరిస్తూనే ఉన్నారని, ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉండి మీ సమస్యలను పరిష్కరించేందుకు నేను రుణపడి ఉంటానాని ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య అన్నారు. మండల కేంద్రమైన మద్దిపూడి మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో బుధవారం జరిగిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సమావేశంలో సత్య ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు,ఈ సమావేశానికి రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి యర్రమోతు శ్రీనివాసులు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు పలు సమస్యలను సత్య ముందు ఉంచారు. పొగాకు, కంది పంటలకు గిట్టుబాటు ధర కల్పించే విషయంలో సర్వ సోపాలన్నారు, వెనుకబడిన మండలం కావడం కారణంగా మద్దిపూడి చెరువుకి సాగర్ జలాలు అందించేందుకు కృషి చేయాలని సత్యాకు విన్నవించారు. మొదటిగా మాజీ ఎంపీపీ దాసరి వెంకటేశ్వర్లు ప్రసంగిస్తూ మన ప్రభుత్వం అధికారంలోకి (తరువాయి 4లో...)

# శివాలయం కమిటీ చైర్మన్ పదవిని దక్కించుకున్న ఒగ్గు వెంకటరామయ్య



### ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు
### శివాలయం చైర్మన్ ఒగ్గు వెంకటరామయ్య

(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఫిబ్రవరి 19)

దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీ పార్వతీ సమేత నిర్మామేశ్వర స్వామి చైర్మన్ పదవి ఆర్యవైశ్య సంఘం నాయకులు ఒగ్గు వెంకటరామయ్యను వరించింది. గత కొద్ది రోజులుగా ఈ పదవి పై తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఒకానొక దశలో కొనకనమిట్ల మండలానికి చెందిన ఓ ముఖ్య నేత పట్టణంలోని మరో ఆర్యవైశ్యునికి పదవి ఇప్పించేందుకు తీవ్రంగా శ్రమించారు. అయినా పొదిలి మండల నాయకులకే ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ప్రాధాన్యత ఇచ్చారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్ సూచించిన పేరును ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి బుధవారం ఖరారు చేశారు. దీంతో పొదిలి (తరువాయి 4లో...)

# నాటుసారా రహితంగా మార్చడంపై ప్రభుత్వం దృష్టి











జరుగుతుందని, ఎన్నో కుటుంబాలు రోడ్డున పడటం జరుగుతుందని, గంజాయి వంటి మాదకద్రవ్యాలకు తెలియని వయసులో బానిసలై కొంత మంది యువత తమ ఆరోగ్యాన్ని, కెరియర్ ను నాశనం చేసుకుంటున్నారని, కావున యువత డ్రగ్స్ ని వారి దరి చేరనియ్యరాదని, ఒకసారి డ్రగ్స్ కేసుల్లో పట్టుబడితే భవిష్యత్తులో ఉద్యోగాలు పొందలేరని తెలిపారు. విద్యార్థులు తమ తల్లిదండ్రుల కష్టాలు గుర్తెరిగి క్రమశిక్షణతో చదువుకోవాలన్నారు. జిల్లాలో డ్రగ్స్, గంజాయి ,నాటుసారా నిర్మూలన కొరకు పోలీస్ శాఖ ఎప్పుడు ముందుంటుందని, ప్రజలు, విద్యార్థులకు వాటి వలన కలిగే దుష్ప్రభావాలు, పరిణామాలు గురించి పెద్ద ఎత్తున అవగాహన కల్పించటం, ఎన్ఫోర్స్మెంట్ ముమ్మరం చేయటం, చట్టపరమైన చర్యలు తీసుకోవటం, అవసరమైతే వారిపై పిడి యాక్ట్ నమోదు చేయడం కూడా జరుగుతుందన్నారు. కావున జిల్లాలో ప్రజలు నాటుసారా, మాదకద్రవ్యాల నిర్మూలనలో తమ వంతు సహకరిస్తే ఎంతో మందిని ప్రాణాలను కాపాడినవారు అవుతారని జిల్లా ఎస్పీ అన్నారు. జిల్లాలో ఎక్కడైనా గంజాయి, డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాల అమ్మకం, రవాణా, వినియోగానికి సంబంధించిన సమాచారాన్ని 1972 టోల్ ఫ్రీ నెంబర్ కు నాటు సారా సంబంధించిన టోల్ ఫ్రీ నెంబర్ 14405 కు లేదా పోలీస్ డయల్ 100/112 తెలియజేయాలని, అట్టివారు వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఎక్సైజ్ కమిషనర్ నిశాంత్ కుమార్, ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ మాట్లాడుతూ నవోదయం కార్యక్రమం ప్రాధాన్యాలను, ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు.

**కౌన్సిలింగ్ తో బయటపడ్డాం...** గంజాయికి బానిస అయ్యి ఆరోగ్యాన్ని, కుటుంబ సభ్యుల ప్రేమను కోల్పోయిన తమకు ఎక్సైజ్ అధికారులు కౌన్సిలింగ్ ఇప్పించారని, తిరిగి బాధ్యతాయుతమైన బిడ్డలుగా, తల్లిదండ్రుల ఆశలకు ప్రతిరూపాలుగా జీవించేలా చర్యలు తీసుకున్నారని ఈ సందర్భంగా ముగ్గురు యువకులు సభా వేదిక సాక్షిగా వివరించారు. నాటు సారా, డ్రగ్స్, గంజాయి వినియోగించడం వలన కలిగే దుష్ప్రభావాలను తెలియజేస్తూ సమాజంలో చైతన్యం నింపేలా రూపొందించిన ప్రత్యేక గీతాన్ని ఈ సందర్భంగా మంత్రులు, ఉన్నతాధికారులు విడుదల చేశారు. ఈ దిశగా ముద్రించిన పోస్టర్లను కూడా వారు ఆవిష్కరించారు. ఈ పాట రచించిన కడప జిల్లా అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ వినోద్ ను మంత్రి కొల్లు రవీంద్ర ఈ సందర్భంగా సత్కరించారు. నాటు సారా, ఇతర మాదక ద్రవ్యాలను తాము వినియోగించబోమని, సమాజంలోనూ ఎవరు వాటి బారిన పడ కుండా తమ వంతు బాధ్యతగా ప్రభుత్వ యంత్రాంగానికి సహకరిస్తామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. వీటి వినియోగం వలన కలిగే అనర్థాలపై అవగాహన కల్పించేలా ఈ కార్యక్రమంలో నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు విద్యార్థులను ఆలోచింపచేసాయి. నాటుసారా, డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ ఆవిష్కరణకు ఆకాంక్షగా పావు రాలను, బెలూన్ లను మంత్రులు, ఉన్నతాధికారులు గాలిలోకి ఎగురవేశారు. అనంతరం ఎస్పీ కార్యాలయం నుంచి విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి బస్టాండ్ సెంటర్లో మానవహారం ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ, కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఖాజా మొహియుద్దీన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ ఎడిటర్స్ అండ్ జర్నలిస్ట్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా ఉబ్బా అశోక్ బాబు ఎన్నిక





(షణ్ముఖ వెలుగు దినపత్రిక స్టాఫ్ ఫోటో(గ్రాఫర్) గెలుపొందారు. ఈ కార్యక్రమానికి ఎన్నికల అధికారిగా బొడ్డు శ్రీనివాసరావు, ముఖ్య అతిథులుగా రాష్ట్ర కన్వీనర్ మేకపాటి మాలాద్రి పాల్గొని కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీఈజేయు సభ్యులు పాల్గొన్నారు.

## ఈవో నారాయణరెడ్డిని సత్కరించిన ఒగ్గు వెంకటరామయ్య

(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఫిబ్రవరి 19)

పొదిలి శ్రీ నిర్మామహేశ్వర స్వామి దేవస్థానం ఆలయ ఈవో నర్రా నారాయణరెడ్డిని నూతనంగా శివాలయ కమిటీ చైర్మన్గా ఎంపికైన ఒగ్గు వెంకటరామయ్య బుధవారం శివాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా శివరాత్రి పర్వదినం కు సంబంధించి చేస్తున్న ఏర్పాట్లపై ఆయనతో చర్చించారు.




# రైతు ద్రోహి, దళిత ద్రోహి జగన్

మాజీ ఎమ్మెల్యే వంశీని మాత్రం ఎలా పరామర్శించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గుంటూరు జిల్లాలో ఎన్నికల కోడ్ అమలులో ఉండగా జగన్ కొత్త రాజకీయ కుట్రకు శ్రీకారం చుట్టాలన్నారు. ఒక ముఖ్యమంత్రిగా పని చేసిన వ్యక్తికి ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎన్నికల కోడ్ అమలులో ఉందని, ఎటువంటి సభలు నిర్వహించవద్దని జగన్ కి చెప్పిన, జగన్ మాత్రం తన కార్యకర్తలకు పంచలు కట్టి రైతు వేషాలు వేయించి గుంటూరు మిర్చి యార్డులో నాన్న యాగి చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏడాది రాష్ట్రంలో మిర్చి అత్యధికంగా పండిందన్నారు. ఎగుమతులు నిలిచిపోయాయి అన్నారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం మిర్చి పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని కేంద్రానికి ఈపాటికే లెటర్ రాసిందన్నారు. అంతేకాకుండా రైతుల పండించిన అన్ని రకాల పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించేందుకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందన్నారు. ఈ ఏడాది రైతుల వద్ద నుండి 32 లక్షల టన్నుల వరిధాన్యాన్ని కొనుగోలు చేయడమే కాకుండా కొనుగోలు చేసిన 24 గంటల్లో రైతుల ఖాతాలలో నగదు వేసిన ఘనత ఎన్ డి ఏ కూటమిదేనని పేర్కొన్నారు. రైతు భరోసా 5వ విడతను రైతులకు ఎగ్గొట్టిన జగన్, నకిలీ విత్తనాలతో పంటలు నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకొని జగన్ కు రైతుల గురించి మాట్లాడే హక్కు లేదని ధ్వజమెత్తారు. రెడ్ బుక్ అంటేనే వైసీపీ నాయకులకు వెన్నులో వణుకు పుడుతుంది అన్నారు. రెడ్ బుక్కులో ఉన్నది అవినీతిపరుల పేరే అన్నారు. ప్రజాస్వామ్య బద్ధంగా అవినీతిపరులను విచారించిన తర్వాతే వారిపై కేసులు నమోదు చేసి అరెస్టు చేయటం జరుగుతుందన్నారు. చిన్నాన్నను గొడ్డలి వేటు, గుండె పోటు అంటూ వ్యాఖ్యలు చేసిన జగన్, ఆయన అధికారంలోకి వచ్చిన తర్వాత ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. వంశి కేసులో సాక్షులను, అధికారులను, పోలీసులను జగన్ బెదిరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తాము అధికారంలోకి వస్తే సప్త సముద్రాల అవతల ఉన్న , వారిని కూడా తీసుకువచ్చి బట్టలూడదీసి అంతు తేలుస్తామని బెదిరిస్తున్నారన్నారు. ఇప్పటికే 150 మంది గా ఉన్న ఎమ్మెల్యేల ను ఓడించి 11 మందికి ప్రజలు తీర్పునిచ్చారని జగన్ గుర్తు చేసుకోవాలి హితవు పలికారు. రాష్ట్ర ఎక్సైజ్, గనులు, భూగర్భ వ నరుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ గుంటూరు మిర్చి యార్డ్ కేంద్రంగా జగన్ కొత్త మోసానికి శ్రీకారం చుట్టారన్నారు. గత ఐదు సంవత్సరాలు కాలంలో రాష్ట్రంలో 14 వేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుని, దేశంలో మూడో స్థానంలో నిలిచినప్పుడు జగన్ కి రైతులు గుర్తు రాలేదా అని ప్రశ్నించారు. అలాగే కౌలు రైతుల ఆత్మహత్యల లో దేశంలో రెండో స్థానంలో నిలిపిన ఘనత జగన్ కే దక్కుతుందన్నారు. ఉద్దేశపూర్వకంగానే ఎన్నికల కోడ్ అమలులో ఉన్న, మిర్చి యార్డులో దుర్మార్గపు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాలన్నారు. రైతులను అన్ని విధాలా ఆదుకుంటుంది కూటమి ప్రభుత్వమే అన్నారు.

ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణాలను కేంద్ర ప్రభుత్వ సహకారంతో ముందుకు సాగుతున్నాయన్నారు. పోలవరం ప్రాజెక్టుకు నిధులు కేటాయించడమే కాకుండా, రాష్ట్రం సస్యశ్యామలంగా ఉండేందుకు పోలవరం నుండి బల్కచర్ల వరకు ఇంటర్ లింక్ కార్యక్రమాన్ని కేంద్రం సహకారంతో చంద్రబాబు ఉరుకులు పెట్టిస్తున్నారు. మాజీ ఎమ్మెల్యే వంశీకి రాజకీయ బిక్ష పెట్టిన కేంద్ర టిడిపి కార్యాలయంపై దాడి చేయటం హేయమైన చర్య అన్నారు. వంశీ కి వత్తాసు పలుకుతున్న జగన్ హైదరాబాదులోని వంశీ ఇంట్లో సాక్షి సత్య వర్ధన్ను బెదిరించిన వీడియోలపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం మద్యం పాలసీ దండాలతో లక్షల కోట్లను తాడేపల్లి ప్యాలెస్ కు చేరవేసిందన్నారు. నాటి మద్యం పాలసీ పై సిట్ వేసిన వెంటనే తాడేపల్లి పాలస్ లో ఫైండ్ దగ్గర కావటం విచిత్ర మన్నారు. అవినీతి పరులను ఎవరిని వదిలి లేదన్నారు. జగన్ బ్రాండ్ మద్యం తాగటం వల్ల లక్షలాదిమంది ప్రజల లివర్, కిడ్నీ, పెరాలసిస్ వంటి వ్యాధులు సోకి మృత్యువాత పడ్డారన్నారు. గత ప్రభుత్వం మద్యం అధిక ధరలకు అమ్మటం వల్లనే అనేకమంది నాటు సారాను ఆశ్రయించారన్నారు. నాటు సారా కారణంగా అనేకమంది ప్రాణాలు విడిచారు అన్నారు. జంగారెడ్డి గూడెం లోని 42 మంది మృత్యువాత పడ్డాడు. వేలాదిమంది చిన్నారి ఆడపడుచులు వితంతువులయ్యారన్నారు. నాటు సారాను రాష్ట్రం నుండి తరిమివేసేందుకే నవోదయం2.0 తెచ్చామన్నారు. ఈగల్ టీమ్ల ద్వారా రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ పై ఉక్కు పాదం మోపుతామన్నారు. 12 రకాల టెస్టులు తర్వాతే నాణ్యమైన మద్యాన్ని విడుదల చేస్తున్నట్లు తెలిపారు. మీడియా సమావేశంలో ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు, సంతనూతలపాడు ఎమ్మెల్యే బి ఎన్ విజయకుమార్, కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహ రెడ్డి, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, దర్శి నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మీకు ఎల్లవేళలా రుణపడి ఉంటా



వచ్చి ఏడు నెలలు గడుస్తున్న ప్రధాన శాఖల్లో కొందరు అధికారులు వైసిపి ముసుగులోని ఉండి పనిచేస్తున్నారని, మన కార్యకర్తలకు ప్రజలకు సక్రమంగా పనిచేయడం లేదని దాసరి వెంకటేశ్వర్లు సభ ముఖంగా తెలియజేశారు, మారిటైం బోర్డు చైర్మన్ సత్య మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కష్టపడి పని చేశారని పార్టీ గెలుపు కోసం మీ ఆధ్వర్యంలో మరికొంతమందిని మన పార్టీలో చేర్చారని అందరికీ న్యాయం జరిగే విధంగా సమన్వయంతో పనులు చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు,రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామిని మంచి మెజారిటీతో గెలిపించాలని , మరల 2029 ఎన్నికల్లో కూడా గెలిపించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు, అధికారులందరూ అందుబాటులో ఉంటారు. గ్రామాల వారిగా మీ సమస్యలని ఒక్కొక్కరు ఒక్కొక్కటి మా దృష్టికి తీసుకువస్తే పరిష్కార దిశగా పనులు చేసేందుకు నేను అందుబాటులో ఉంటానన్నారు. ఏ ఒక్కరు కూడా అధైర్య పడవద్దు అని, నేను, మంత్రి మీ అందరికీ అందుబాటులో ఉండి మీ పనులు చేస్తామని సభాముఖంగా హామీ ఇచ్చారు. మర్రిపూడి లక్ష్మీనరసింహస్వామి ఘాట్ రోడ్డు నిర్మించేందుకు అనుమతులు ప్రభుత్వం నుండి వచ్చాయని తారు రోడ్ నిర్మాణ పనులు పూర్తికావస్తున్నాయని, అలాగే కొండపైన స్వామి వారి పాదాల చెంత 50 లక్షల రూపాయలతో సీసీ రోడ్ నిర్మాణ పనులు పూర్తి అయ్యాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చేరెడ్డి నర్సారెడ్డి,మాజీ జెడ్పిటిసి సభ్యులు తుళ్లూరి నరసింహారావు,మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు గొంటు హనుమాన్ రెడ్డి, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి రేగుల వీరనారాయణ,మర్రిపూడి నీటి సంఘం అధ్యక్షులు సారెడ్డి నరసింహారెడ్డి,టిడిపి నాయకులు చేరెడ్డి పెద్ద నర్సారెడ్డి,మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గురిజాల పోలయ్య, మండలంలోని అన్ని గ్రామాల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు బస్టాండ్ సెంటర్లో స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు, మాజీ మంత్రి స్వర్గీయ దామచర్ల ఆంజనేయులు విగ్రహాలకు దామచర్ల సత్య, మండల నాయకులు పులమాలలు వేసి నివాళులర్పించారు.




## శివాలయం కమిటీ చైర్మన్ పదవిని దక్కించుకున్న ఒగ్గు వెంకటరామయ్య

ఆర్యవైశ్యులందరూ ఒగ్గు వెంకటరామయ్యకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వెంకట రామయ్య వెలుగు ప్రతినిధితో మాట్లాడుతూ తనకు ఈ పదవి అప్పగించి తన పై మరింత బాధ్యత పెంచారన్నారు. తనకు ఈ పదవిని అందజేసిన మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్కు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావడంతో పాటు ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. తన పై ఎంతో నమ్మకంతో శివాలయం చైర్మన్ పదవి ఇచ్చిన మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, మండల, పట్టణ టిడిపి నాయకులు, ఆర్యవైశ్య సంఘం నాయకులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## నేడు మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం



(షణ్ముఖ వెలుగు, కొండపి, ఫిబ్రవరి 19) 20వ తేదీ అనగా గురువారం ఉదయం 11 కొండపి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సర్వ సభ్య సమావేశం నిర్వహిస్తున్నామని కొండపి ఎంపీడీవో బి రామాంజనేయులు తెలిపారు. ఈ సమావేశానికి 19 పంచాయతీల సెక్రటరీలు ఎంపీటీ, జెడ్పీటీసీలు పంచాయతీ అధికారులు పాల్గొంటారని ఎంపీడీవో తెలిపారు.

## మాజీ ఎమ్మెల్యే అన్నాకు పార్టీ రాష్ట్ర కార్యదర్శి సత్కారం



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, ఫిబ్రవరి 19)
వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన కెవి రమణారెడ్డి బుధవారం మాజీ ఎమ్మెల్యే, వైసీపీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జి అన్నా రాంబాబుని మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. తన పై నమ్మకంతో రాష్ట్ర అధినాయకత్వానికి పార్టీ కార్యదర్శి పదవి నియామకానికి సిఫారసు చేసినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ సన్మానించారు. ఈ సందర్భంగా కె వి రమణారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో రాంబాబు నాయకత్వంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.

## 40 బస్తాల పీడీఎస్ బియ్యం పట్టివేత



(షణ్ముఖ వెలుగు, కొండపి, ఫిబ్రవరి 19)
ఈ నెల 19వ తేదీ ఉదయము 07.30 గంటలకి కొండపి ఎస్ఐ ప్రేమ్‌కుమార్‌కు వచ్చిన సమాచారం మేరకు కొండపి మండలం తాటాకులపాలెం గ్రామ శివారులో వాహనాలను తనిఖీ చేస్తుండగా ఏపీ 39 యుబీ 9512 నెంబర్ గల అశోక్ లైలాండ్ మిని వాహనంను ఆపి తనిఖీ చేశారు. ఆ వాహనంలో అక్రమంగా తరలిస్తున్న 50 కేజీలతో 40 బస్తాల పీడీఎస్ బియ్యంను గుర్తించారు. వాహనంలో ఉన్న వట్టికొండ బంగారయ్య, గరితోటి అశోక్‌లను ఎస్ఐ అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రాజకీయ లబ్ధి కోసం పోలీసులను కించపరుస్తూ జగన్ మాట్లాడటం దురదృష్టకరం

**యర్రగొండపాలెం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ ఎనుముల నాగేశ్వరరావు**



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 19) విజయవాడలో మంగళవారం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని పరామర్శించడానికి వెళ్లిన పులివెందుల ఎమ్మెల్యే, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వ్యాఖ్యలను ఖండించారు యర్రగొండపాలెం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ ఎనుముల నాగేశ్వరరావు. జగన్ వ్యాఖ్యలపై పోలీస్ అధికారుల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారని, వారి మనోభావాలు, ఆత్మస్థైర్యం దెబ్బతినేలా జగన్ వ్యాఖ్యలు ఉన్నాయన్నారు. ఏపీలో శాంతిభద్రతలు దిగజారిపోయాయనడం సరికాదని, ఏపీ పోలీసులను కించపరిచేలా మాట్లాడటం దుర్మార్గమన్నారు. అధికారులు రిటైర్ అయిన తర్వాత కూడా వారిని తీసుకొచ్చి బట్టలూడదీసి నిలబెడతాననడం సమంజసమా? అన్నారు. ఇప్పుడు విధులు నిర్వహిస్తున్న పోలీసులు గత 8 నెలల క్రితం వైసీపీ ప్రభుత్వంలో పనిచేసినవారే..ఆ విషయం జగన్ మరిచిపోయినట్లున్నారని గుర్తు చేశారు. జగన్ వ్యాఖ్యలు అత్యంత బాధాకరం.. జగన్ తన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి..జగన్ తన రాజకీయ లబ్ధి కోసం పోలీసులను కించపరుస్తూ మాట్లాడటం దురదృష్టకరమన్నారు. బెదిరింపు వ్యాఖ్యలు చూస్తుంటే ప్రజాస్వామ్యం, చట్టాలపై జగన్‌కు గౌరవం లేదని తెలుస్తోంది. ఇప్పటికైనా అలాంటి బెదిరింపులు మానుకొని కూటమి ప్రభుత్వం చేసే అభివృద్ధి సంక్షేమానికి పాటుపడాలని కోరారు.

# కేంద్ర బడ్జెట్లో మార్పులు చేయాలి

**వ్యవసాయ రంగంపై చిన్న చూపు**
**కార్మిక వర్గాన్ని మరింత దోపిడీ**
**పేదలను మరింత పేదలుగా మార్చే బడ్జెట్**
**ఉత్పత్తి రంగాలకు ప్రాధాన్యత శూన్యం**
**వెనుకబడిన జిల్లాల అభివృద్ధి ఊసే లేని బడ్జెట్**
**దక్షిణ భారత రాష్ట్రాలపై చిన్న చూపు**
**విభజిత ఆంధ్రకు మొండి చెయ్యి**
**ఇది పూర్తిగా ప్రజాధనాన్ని కార్పొరేట్ శక్తులకు దోచిపెట్టే బడ్జెట్**
**వామపక్ష పార్టీలు ధ్వజం**



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 19)
కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ దివాళా కోరు బడ్జెట్ అని, బడ్జెట్లో మార్పులు చేయకపోతే దేశంలోని అన్ని వర్గాల ప్రజల జీవన ప్రమాణాలు మరింత దిగజారి పోతాయని వామపక్ష పార్టీల నాయకులు పేర్కొన్నారు. ఒంగోలులోని కలెక్టర్ కార్యాలయం ఎదుట వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమానికి సిపిఐ ఒంగోలు నగర సహాయ కార్యదర్శి, సిపిఎం ఒంగోలు నగర కార్యదర్శి శ్రీరామ్ శ్రీనివాసరావు, చీకటి శ్రీనివాసరావులు అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ మాట్లాడుతూ బిజెపి పాలనలో దేశంలో ప్రజల కొనుగోలు శక్తి తగ్గిపోయిందన్నారు. అందుకు అనుగుణంగా ప్రజల కొనుగోలు శక్తిని పెంచే దిశగా బడ్జెట్లో కేటాయింపులు ఉండకపోగా, వాటిని మరింత దరిద్రంలోకి నెట్టే దిశగా కేటాయింపులు ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. మోడీ ప్రభుత్వం సంపన్నులకు రాయితీలు ఇవ్వటమే లక్ష్యంగా పాలన సాగిస్తుంది అన్నారు. బడ్జెట్లో నిరుద్యోగ సమస్యను పూర్తిగా విస్మరించారు అన్నారు. సంవత్సరాల తరబడి రైతులు పండించిన పంటలకు మద్దతు ధర కావాలని, దానికి చట్టబద్దత కావాలని పోరాటాలు చేస్తున్న, బడ్జెట్లో రైతాంగ సమస్యలను విస్మరించాలన్నారు. అలాగే కార్మికులను మరింత బానిసలుగా మార్చే నాలుగు లేబర్ కోడ్ లను రంగం సిద్ధం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రజా అభిప్రాయానికి అనుగుణంగా, దేశం అభివృద్ధి వైపు పరుగులు తీసేలా బడ్జెట్లో మార్పులు చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా నాయకులు జీవి కొండారెడ్డి మాట్లాడుతూ వామపక్ష పార్టీలు పోరాడి సాధించుకున్న ఉపాధి హామీ నిర్వీర్యం చేసే దిశగా బడ్జెట్ లో కేటాయింపులు ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పథకానికి విధులు కేటాయింపు పెంచి, పని దినాలు పెంచి, రోజువారి కూలీ కూడా పెంచాలని, పట్టణ పేదలకు పథకాన్ని వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. ఆహార సబ్సిడీ, వ్యవసాయం, విద్య, ఆరోగ్యం, గ్రామీణ అభివృద్ధి, సామాజిక సంక్షేమంపై పెట్టిన ఖర్చు గత ఏడాది కంటే బాగా తగ్గిపోయిందన్నారు. ధరల పెరుగుదల, జీఎస్టీ పెంపుదలతో అనేక ఇబ్బందులు పడుతున్న కార్మిక వర్గాన్ని ఈ బడ్జెట్ విస్మరించిందన్నారు. వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర చట్టపరమైన హామీ కల్పించాలని, వ్యవసాయ మార్కెటింగ్ పై జాతీయ విధాన ముసాయి ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. సిపిఐ ఎంఎల్ నూర్జమోక్రసీ జిల్లా కార్యదర్శి సాగర్ మాట్లాడుతూ విభజిత ఆంధ్రప్రదేశ్కు కేంద్ర బడ్జెట్ లో ఇటువంటి కేటాయింపులు కేటాయించకపోవడం దుర్మార్గమన్నారు. పోలవరం నిర్మాణానికి పూర్తిస్థాయి నిధులు కేటాయించలేదన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ఇచ్చిన 14,000 కోట్ల రూపాయల ప్యాకేజీ ప్లాంటు లు నష్టాలు ఊబిలోంచి గట్టెక్కించలేమన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ కు సొంత గనులు కేటాయించడం ద్వారా మాత్రమే లాభాల బాటలో పయనిస్తుందన్నారు. సిపిఐ ఎంఎల్ నాయకులు ఎం ఎస్ సాయి మాట్లాడుతూ బడ్జెట్లో వెనుకబడిన జిల్లాల అభివృద్ధి కోసం నిధులు కేటాయించకపోవడం దుర్మార్గమన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దక్షిణాది రాష్ట్రాలపై ఇచ్చిన చూపు చూస్తుందన్నారు.

దక్షిణాది రాష్ట్రాలకు కేటాయించిన నిధులను పరిశీలిస్తే విషయం అవగతం అవుతుందన్నారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ వెంకట్రావు మాట్లాడుతూ వ్యవసాయ కార్మికుల వలసలు నివారించేందుకు ఉపాధి హామీ పథకానికి నిధులు పెంచాలని డిమాండ్ చేశారు. వామపక్ష పార్టీలు సూచించిన ఎనిమిది అంశాలపై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించి, బడ్జెట్లో మార్పులు చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా నాయకులు కంకణాల ఆంజనేయులు మాట్లాడుతూ వృద్ధాప్య పెన్షన్లు, ఇతర సామాజిక భద్రత ప్రయోజనాల కోసం కేంద్రం కేటాయింపులు పెంచాలని డిమాండ్ చేశారు. విద్యారంగానికి జీఎస్టీ లో ఆది శాతానికి కేటాయింపులు పెంచాలని, ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేయడానికి ఆహార సబ్సిడీని పెంచాలని పేర్కొన్నారు. ఎస్సీ ఎస్టీ రంగాలకు, మహిళ, శిశు సంక్షేమానికి కేటాయింపులు గణనీయంగా పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె వీరారెడ్డి, ఎం విజయ, ప్రభాకర్, ముత్తన అంజయ్య, ఆర్ లక్ష్మి, సిపిఎం నాయకులు కాలం సుబ్బారావు, బి బాలకోటయ్య, రమేష్, కంకణాల రమాదేవి, బి రఘురాం, సిపిఐ ఎంఎల్ నాయకులు పరిటాల కోటేశ్వరరావు, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు పద్మ, రాజశేఖర్, వామపక్ష పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# ప్రతిపక్ష సభ్యులు ఇష్టారీతిగా వ్యవహరించడం మానుకోవాలి

**నగర కార్పొరేషన్ బడ్జెట్ సమావేశంలో ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు**

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 19)
ఒంగోలు నగర కార్పొరేషన్‌ను భ్రష్టు పట్టించింది కాక సమావేశంలో ప్రతిపక్ష సభ్యులు ఇష్టా రీతిగా వ్యవహరించడం మానుకోవాలని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు తీవ్రంగా హెచ్చరించారు. నగర కార్పొరేషన్ బడ్జెట్ సమావేశంలో వైసీపీ కార్పొరేటర్ ఇమ్రాన్ చేసిన విమర్శలకు పరోక్షంగా ఆయన తీవ్రంగా స్పందించారు. 2014 -19 కాలంలో ఒంగోలు నగర కార్పొరేషన్‌ను ఓ గాడిలో పెట్టామని పారిశుధ్యం మంచినీరు సరఫరా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చేశామని అన్నారు. ప్రజలకు ఏ సమస్య వచ్చినా దగ్గరుండి పరిష్కరించిన ఘనత తెలుగుదేశం దని అన్నారు. ఆ తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఇష్టం వచ్చినట్లుగా వ్యవహరించి నగర కార్పొరేషన్ను భ్రష్టు పట్టించారని దుయ్యబట్టారు. పోతురాజు కాలువ ఆధునీకీకరణ 150 కోట్లు బడ్జెట్ కేటాయిస్తే ముగ్గురు కాంట్రాక్టర్లు మారినా ఎక్కడి పనులు అక్కడే ఉండిపోయాయని అన్నారు . ఈ పాపం మీది కాదా అని ప్రశ్నించారు. కూరగాయల మార్కెట్లో ఐదేళ్లపాటు వాళ్ళ సభ్యులు ఇష్టం వచ్చినట్లు వ్యవహరించారని, ఇదేళ్లపాటు రెంట్లు కట్టకుండా ఇప్పుడు రెంట్లు కట్టమని నోటీసులు ఇస్తే లబోదిబోమంటున్నారని, అప్పుడు కట్టుంటే ఇప్పుడు సమస్య ఉండేది కాదని అన్నారు. మరో ఆరు నెలల్లో నగర కార్పొరేషన్ ఓ వెలుగు వెలుగుతుందని అది మీరే చూస్తారని అన్నారు. అభివృద్ధి కోసం జరిగే సమావేశంలో రాజకీయాలు ఏంటని ప్రశ్నించారు. రాజకీయాలు ఎన్నైనా మాట్లాడుకోవచ్చు కానీ అభివృద్ధి కోసం ఎన్ని ఇబ్బందులు వచ్చినా ఎదుర్కొంటానని తెలిపారు. ప్రతి ఒక్కరూ నగర అభివృద్ధి కోసం కృషి చేయాలని ఆయన అయన కోరారు.తాము వచ్చిన తర్వాత మంచి నీరు అర్ధరాత్రి కాకుండా ఉదయం 9 గంటల నుండి ఇవ్వటం జరిగిందని, నగరంలో అభివృద్ధి పనులు వేగవంతంగా చేస్తున్నామని నగర అభివృద్ధి కోసం నిధులు సమకూర్చుకునేందుకు ముఖ్యమంత్రితో నిరంతరం సంప్రదింపులు జరుపుతూనే ఉన్నామని నగరం అభివృద్ధి కోసం ముఖ్యమంత్రితో నిరంతరం బడ్జెట్ కోసం అడుగుతూనే ఉన్నామని అన్నారు. సంతనూతలపాడు ఎమ్మెల్యే బి ఎన్ విజయ్ కుమార్ మాట్లాడుతూ నగర్ కార్పొరేషన్ అభివృద్ధిలో ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు, తాను కృషి చేస్తానని, ఒంగోలు నగరాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామని ఆయన కోరారు.



## ఘనంగా శ్రీ సత్యసాయి విద్యా విహార్ వార్షికోత్సవ వేడుకలు

(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, ఫిబ్రవరి 19)
శ్రీ సత్యసాయి విద్యా విహార్ 19వ వార్షికోత్సవం, 4వ ఫౌండర్స్ డే వేడుకలు మాచర్ల పట్టణంలోని శ్రీ సత్య సాయి విద్యా విహార్ నందు బుధవారం ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిని యాక్టర్, మోటివేషనల్ స్పీకర్ కె.వి ప్రదీప్, సాఫ్ట్ స్కిల్ ట్రైనర్ సరస్వతి ప్రదీప్ హాజరయ్యారు. ముందుగా ముఖ్య అతిథులకు పాఠశాల అధ్యాపకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం పాఠశాల వార్షికోత్సవ వేడుకలను ముఖ్య అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ సత్యసాయి సేవా సమితి సేవలు అభినందనీయం అని అన్నారు. సత్య సాయి విద్యా విహార్ పాఠశాలను మాచర్లలో నెలకొల్పడానికి స్వర్గీయ నిమ్మగడ్డ లక్ష్మి ప్రసాద రావు, జక్కా శ్రీనివాసరావు కృషి , పట్టుదల మరువలేనిదని, పాఠశాల స్థాపించి పేద మధ్య తరగతి విద్యార్థులకు ఉచిత ఇంగ్లీష్ మీడియం విద్యను అందించడం పట్టణానికే గర్వకారణం అని, 40 మందితో మొదలైన పాఠశాల ప్రయాణం నేడు 440 మంది విద్యార్థులకు ఉచిత విద్యను అందించే స్థాయికి ఎదగడం ఎంతో గర్వకారణం అని అన్నారు. నిమ్మగడ్డ లక్ష్మీ ప్రసాద్ మరణానంతరం పాఠశాల భాధ్యతను అక్కినేని అనిల్ కుమార్, జక్కా శ్రీనివాసరావు, ప్రిన్సిపల్ రమాదేవి అద్భుతంగా పర్యవేక్షితున్నారన్నారు. సత్యసాయి సేవా సమితి ద్వారా కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఏర్పాటుచేసి ఎంతో మంది పేదలకు ఉచితంగా వైద్యము, మందులు పంపిణీచేయడం, హాస్పిటల్ రోగులకు అన్నదానం లాంటి సేవా కార్యక్రమాలు అభినందనీయమని అన్నారు. అలానే విద్యార్థులు ఒక లక్ష్యాలను ఏర్పరచుకొని, కష్టపడి చదివి జీవితంలో ఉన్నతమైన స్థానంలో ఉండి తమ చదువుకున్న విద్యాలయాలకు గురువులకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో భాగంగా ఉత్తమ విద్యార్థిని విద్యార్థులకు ముఖ్య అతిథులు బహుమతులను అందజేశారు. అనంతరం పాఠశాలలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్య సాయి పల్నాడు జిల్లా అధ్యక్షులు ఉమా మాధవ్, కెసిపి జనరల్ మేనేజర్ వెంకటరమణ, సూరె ఎలమంద, కోలా నరసింహారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.







## సర్పంచ్‌లను ఉత్సవ విగ్రహాలుగా మార్చిన ఘనత వైసీపీ సర్కారుది

**టీడీపీ కూటమి ప్రభుత్వంలో స్థానిక సంస్థలకు మంచి రోజులు**
**ఆర్థిక సంఘం నిధులను రాత్రికి రాత్రే దారిమళ్లించి ప్రజల కోసం పనిచేయకుండా చేశారు**
**ఈ ప్రభుత్వంలో ఎవరికీ గౌవరం తగ్గదు**
**వైసీపీ మద్దతుదారులు రాజకీయాలు చేయడం మాని ప్రజల కోసం పనిచేయాలి**

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఫిబ్రవరి 19)
సర్పంచ్ లను ఉత్సవ విగ్రహాలుగా మార్చిన ఘనతే వైసీపీ సర్కారుది అని ఏపీ సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర సంయుక్తం కార్యదర్శి గోపిరెడ్డి పావని దుయ్యబట్టారు. నెల్లూరులో మీడియాతో ఏపీ సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర సంయుక్తం కార్యదర్శి గోపిరెడ్డి పావనితో పాటు నరుకూరు ఎంపీటీసీ సభ్యులు కొణతం రఘుబాబు, సర్వేపల్లి నియోజకవర్గ సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు ఉయ్యాల భాస్కర్, నెల్లూరు జిల్లా సర్పంచ్‌ల సంఘంలో ఉపాధ్యక్షురాలు చిట్టేటి కవిత, కొత్తపాళెం మాజీ సర్పంచ్ చేవూరు శ్రీనివాసులు, ఏపీ పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర కార్యదర్శి గోపిరెడ్డి వెంకటేష్ యాదవ్, పార్లపల్లి సర్పంచ్ గూడూరు శ్రీనివాసులు పాల్గొని మాట్లాడారు. కూటమి ప్రభుత్వంలో స్థానిక సంస్థల్ల ప్రజాప్రతినిధులకు గౌరవం కరువైందని వైసీపీ నాయకులు మాట్లాడటం హాస్యాస్పదమన్నారు. పాపం వైసీపీ నాయకులు, ఆ పార్టీకి సంబంధించిన ప్రజాప్రతినిధులకు గౌరవం ఇప్పుడే గుర్తుకు వచ్చినట్టుందన్నారు. మూడున్నరేళ్ల వైసీపీ పాలనలో అప్పటి పాలకులు, తమ అధికారులు ఏనాడైనా స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులను పట్టించుకున్న పాపానపోయారా అన్నారు. టీడీపీ కూటమిలో ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాజకీయాలకు అతీతంగా ప్రజాప్రతినిధులను గౌరవమిస్తోందన్నారు. పల్లెల అభివృద్ధికి కీలకమైన ఆర్థిక సంఘం నిధులను రాత్రికి రాత్రే దారి మళ్లించిన చరిత్ర వైసీపీ ప్రభుత్వానిదన్నారు. సర్పంచ్ ఖాతాలో పడిన నిధులను ఆ ప్రజాప్రతినిధి సంతకం కూడా లేకుండా దారిమళ్లించిన వైసీపీ ప్రభుత్వం గురించి ఈ రోజు ఆ పార్టీ నాయకులు ఏ ముఖం పెట్టుకుని మాట్లాడుతారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో సర్పంచ్ ల ఖాతాలో నిధులు వేసి పల్లెల అభివృద్ధికి బాటలు వేశారు. ఉత్సవ విగ్రహాలుగా మార్చి సర్పంచ్ లకు వైసీపీ ప్రభుత్వం చేసిన అన్యాయంపై ఎన్నో పోరాటాలు చేపట్టామన్నారు. రద్దు చేసిన జనరల్ ఫండ్ పునరుద్ధరించమని కోరుతూ గల్లీ నుంచి ఢిల్లీ దాకా పోరాడాం. చివరకు భిక్షాటన కూడా చేశామన్నారు. ఐక్య పోరాటాలు చేద్దామని పిలిస్తే ఆనాడు ముఖం చాటేసిన వారు ఇప్పుడు గౌరవం తగ్గిందనడం విడ్డూరంగా ఉందని, టీడీపీ మద్దతుదారులతో కలిసి పోరాటాలు చేస్తే తమ ఎమ్మెల్యేలకు కోపం వస్తుందని, అర్థం చేసుకోండని ప్రాధేయపడిన సర్పంచ్‌లు కూడా పలువురు ఉన్నారు. కనీసం వీధిలైటు వేయించే పరిస్థితి లేకుండా చేశారు.తాగునీటి సమస్యలు తలెత్తితే తీర్చలేకపోయాం. ఇప్పుడు మాకు మంచి రోజులొచ్చాయన్నారు. స్థానిక సంస్థల్లో వెండార్ విధానాన్ని తీసుకొచ్చిందే వైసీపీ ప్రభుత్వం. అభివృద్ధి పనులు చేసిన వారికి బిల్లులు చెల్లించకుండా వేధించిన చరిత్ర కూడా ఆనాటి పాలకులది అన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకం నిధులను ప్రజలకు ఉపయోగపడకుండా చేశారన్నారు. పేదలతో చేయించాల్సిన పనులను మిషన్లతో చేయించారు. వైసీపీ పాలనలో పనులు చేసిన ప్రజాప్రతినిధుల్లో పలువురు బిల్లులు రాక ఆత్మహత్యలకు పాల్పడిన ఘటనలు ఉన్నాయి. ఇప్పుడు పనులు చేసినవి చేసినట్టు బిల్లులు మంజూరవుతున్నాయి. తెలుగుదేశం పార్టీ తరఫున ఎంపీటీసీ సభ్యులుగా ఎన్నికైన వారికి మండల గ్రాంట్ నుంచి ఒక్క రూపాయి నిధులైనా కేటాయించారా అన్నారు. టీడీపీ కూటమి ప్రభుత్వం రాగానే ఎంపీటీసీ సభ్యులకు నిధుల కేటాయింపు ప్రారంభమైందని పేర్కొన్నారు. ప్రతి స్థానికులు సంస్థల ప్రజాప్రతినిధి ప్రజల కోసం పనిచేస్తూ మనశ్శాంతిగా నిద్రపోతున్నారన్నారు.

# బడ్జెట్‌కు ఆమోదం
# రూ.196 కోట్లతో ఒంగోలులో అభివృద్ధి పనులకు కేటాయింపు








(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 19)
ఒంగోలు నగర పాలక సంస్థ అభివృద్ధికోసం ప్రవేశపెట్టిన 196 కోట్ల బడ్జెట్‌ను సభ ఆమోదించింది. ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత అధ్యక్షతన జరిగిన బడ్జెట్ సమావేశానికి ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు, సంతనూతలపాడు ఎమ్మెల్యే బిఎన్ విజయకుమార్‌లు హాజరయ్యారు. 196 కోట్ల బడ్జెట్‌కు సంబంధించి పలు అభివృద్ధి పనుల కోసం నిధుల కేటాయింపులు జరిగాయి .నగరంలో వివిధ అభివృద్ధి పనుల కోసం 85 కోట్లు, నూతన ఆఫీస్ బిల్డింగుకు ఐదు కోట్లు,వాటర్ వర్క్స్ కోసం 15 కోట్లు, సిసి రోడ్లు, డ్రైన్స్ కోసం 25 కోట్లు,పార్కుల అభివృద్ధికి 15 కోట్లు, ఆఫీస్ మైంటెనెన్స్ కోసం పదహారు కోట్లు,స్ట్రీట్ లైట్స్ కోసం ఐదు కోట్లు ఇంకా అనేక అభివృద్ధి పనుల కోసం బడ్జెట్ కేటాయింపులు జరిగాయి. ఈ సమావేశంలో కార్పొరేటర్ చింతపల్లి గోపి మాట్లాడుతూ ఒంగోలు నగరంలో కార్పొరేషన్‌కు సంబంధించి ఖాళీ స్థలాలు చాలా ఉన్నాయని వాటిలో షాపింగ్ కాంప్లెక్స్‌లు నిర్మిస్తే ఆదాయం వస్తుందని తెలిపారు. చాలా హౌస్ టాక్స్ చాలా పెండింగ్లో ఉన్నాయని , దాదాపు 55 కోట్ల రూపాయలు పెండింగ్ ఉన్నాయని వాటన్నిటిని యుద్ధ ప్రాతిపదికన వసూలు చేస్తే కార్పొరేషన్ నుమరింత అభివృద్ధి చేసుకోవచ్చని పేర్కొన్నారు. నగరంలో అనేక చోట్ల మున్సిపల్ షాపులు పాతబడిపోయాయని,వాటిని ఆధునికరించి రెంట్లకు ఇస్తే మరింత ఆదాయం సమ కురుతుందని సూచన చేశారు. ఇళ్లకు పన్నులు వేయడం ఆలస్యం చేస్తున్నారని వాటికి పన్నులు వేస్తే ఆదాయం వస్తుందన్నారు.మరికొంతమంది నగర కార్పొరేషన్ అభివృద్ధి చెందాలంటే ఎలా చేయాలో పలు సూచనలు సభలో వెలిబుచ్చారు. ఒంగోలు నగర కార్పొరేషన్ సమావేశ మందిరంలో నిర్వహించిన బడ్జెట్ సమావేశంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ ఇమ్రాన్ బడ్జెట్ గురించి మాట్లాడే సమయంలో సభలో తెలుగుదేశం పార్టీ సభ్యులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. బడ్జెట్ గురించి కాకుండా ఇతర అంశాలను సభలో ప్రస్తావించవద్దని వారి ఆధ్వర్యంలోని నగర కార్పొరేషన్ భ్రష్టు పట్టిందని ఎదురుదాడికి దిగారు. బడ్జెట్ సమావేశంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ ఇమ్రాన్ మాట్లాడుతూ వేసవి రాకముందే నగరంలో మంచినీటి ఎద్దడి తలెత్తిందని కూటమి ప్రభుత్వం వచ్చి 8 నెలలైనా నగరానికి ఏం చేశారంటూ ప్రశ్నించే సమయంలో అధికార పార్టీ కార్పొరేటర్ తిప్పరపల్లి రవితేజ తదితరులు తీవ్రంగా ఆక్షేపించారు. బడ్జెట్‌పై ప్రసంగించకుండా అజెండాలో లేని అంశాలను ప్రస్తావించడం ఏంటని ఎదురు దాడికి దిగారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో ఒంగోలు నగర కార్పొరేషన్‌ను గాలికి వదిలేసి ఇప్పుడు నీతులు చెప్పడానికి తయారయ్యారంటూ విమర్శలు చేశారు. మేయర్ కలగజేసుకొని వివాదాన్ని సర్దుబాటు చేశారు. ఈ నేపథ్యంలో ఎవరు ఏం మాట్లాడుతున్నారో అర్థం కాక తోటి కార్పొరేటర్లు అయమయానికి గురయ్యారు.

## మోటర్ సైకిల్ నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలి



(షణ్ముఖ వెలుగు, కొండపి, ఫిబ్రవరి 19)
కొండేపి సీఐ జి సోమశేఖర్, ఎస్ఐ ప్రేమ్ కుమార్, సిబ్బంది కొండపి నుంచి టంగుటూరుకి వెళ్లే దారిలో రెసిడెన్షియల్ స్కూల్ దాటిన తర్వాత యాక్సిడెంట్స్ నిరోధించుటలో భాగంగా రోడ్డుకి ఇరువైపులా ఉన్న ముళ్ళపదలను చెట్లను డోజర్ సాయంతో తొలగించారు. ప్రజలు ప్రతి ఒక్కరు మోటర్ సైకిల్ నడిపేటప్పుడు హెల్మెట్ తప్పక



ధరించాలని, వాహనం నడుపు సమయంలో ట్రాఫిక్ రూల్స్‌ను తప్పక పాటించాలని తెలిపారు. ట్రాక్టర్లలో ప్రయాణం చేసే సందర్భంలో డోర్లు ఓపెన్ చేయరాదని ఆటోలో పరిమితికి మించి వాహనాలు నడపరాదని, అదే విధంగా అతివేగంతో వాహనం తనకు గాని ఇతరులకు గాని ప్రాణ నష్టం కలిగే అవకాశం ఉన్నదని, ప్రతి ఒక్కరూ తప్పకుండా ట్రాఫిక్ రూల్స్‌ను పాటించినట్లయితే యాక్సిడెంట్లను నిరోధించవచ్చని తెలిపారు.

## వాకా నరసింహారెడ్డి పెద్దకర్మకు హాజరై నివాళులర్పించిన ఎమ్మెల్సీ పర్వతరెడ్డి



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఫిబ్రవరి 19)
నెల్లూరు బాలాజీ నగర్‌లో 14 వ డివిజన్ వైసిపి నాయకులు వాకా నరసింహారెడ్డి పెద్దకర్మకు వైఎస్ఆర్సిపి నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్చార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి హాజరై నరసింహారెడ్డి చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నరసింహారెడ్డి వైసీపీకి చేసిన సేవలను చంద్రశేఖర్‌రెడ్డి గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు సాకేష్ రెడ్డి, లక్ష్మీరెడ్డి, గిరిధర్‌రెడ్డి, సుబ్బారెడ్డి, శంకర్‌రెడ్డి, ప్రసాద్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రీ సర్వేను తనిఖీ చేసిన ఆర్‌డిఓ కేశవర్ధన్‌రెడ్డి

(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, ఫిబ్రవరి 19)
హనుమంతునిపాడు మండలం వీరరామపురం గ్రామంలో జరుగుతున్న రీ సర్వే పనిని కనిగిరి ఆర్‌డిఓ కేశవర్ధన్‌రెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో అగ్రిగోల్డ్ భూములు, దేవాదాయ శాఖ భూములు ప్రభుత్వ భూములు జాగ్రత్తగా సర్వే చేయాలని ప్రతి రైతుకు నోటీసులు జారీ చేయాలని రైతుల సమక్షంలో సర్వే చేయాలని గ్రామంలో లేని రైతులను గుర్తించాలని సూచించారు. ఈ తనిఖీలో తహశీల్దార్ దిలీప్ కుమార్, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే రాజేంద్రప్రసాద్, మండల సర్వేయర్ రమణయ్య, గ్రామ సర్వేయర్లు పులి బ్రహ్మం, శ్రీనివాసరెడ్డి, గ్రామ సర్పంచ్, గ్రామ పార్టీ ఇంచార్జ్ శ్రీను బాలయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.



## పల్లె పండుగ కార్యక్రమంలో సీసీ రోడ్ల నిర్మాణం

### అతివేగంగా పనులు చేయిస్తున్న టీడీపీ స్థానిక నేతలు

(షణ్ముఖ వెలుగు, దొరవారిసత్రం, ఫిబ్రవరి 19)
తిరుపతి జిల్లా దొరవారి సత్రం మండలం పూలతోట సచివాలయం పరిధిలో ఉన్న గొట్టం గ్రామ పంచాయతీలో బీసీ కాలనీ లో పల్లె పండుగ కార్యక్రమంలో మన కూటమి ప్రభుత్వం రూ.10 లక్షలు అందజేశారు. ఈ కార్యక్రమం టీడీపీ స్థానిక నాయకులు దుర్గా ప్రసాద్ నాయుడు నేతృత్వంలో సిసి రోడ్ల నిర్మాణం పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. తిరుపతి జిల్లా రోడ్ల నిర్మాణం పనులను తనిఖీ చేశారు. రోడ్లు వేగంగా, నాణ్యతగా వేయిస్తున్న టిడిపి స్థానిక నాయకులు, సచివాలయ ఇంజినీర్ అసిస్టెంట్ బండి పోలయ్య, అధికారులు అభినందించారు.




## మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షునిగా దింటకుర్తి బాల సత్యనారాయణ



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఫిబ్రవరి 19)
మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షునిగా దింటకుర్తి బాల సత్యనారాయణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కోటా హనుమంతరావు ఆదేశాలతో ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘం మీడియా చైర్మెన్ చక్కా వెంకట కేశవరావు ఎన్నికల అధికారిగా, ప్రకాశం జిల్లా వాసవి సేవాదళ్ కోశాధికారి ఇన్నమూరి శ్రీను పర్యవేక్షకునిగా పొన్నలూరు మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కనుమర్లపూడి చలపతిరావు ఆధ్వర్యంలో పొన్నలూరు శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో జరిగిన సమావేశంలో నూతన మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షునిగా దింటకుర్తి బాల సత్యనారాయణను, గౌరవాధ్యక్షునిగా కనుమల్లపూడి చలపతిరావును, ప్రధాన కార్యదర్శిగా మొదడుగు సురేంద్రబాబును, కోశాధికారిగా కేదారిశెట్టి కృష్ణను, ఉపాధ్యక్షునిగా కొత్త వెంకటేశ్వర్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు పొన్నలూరు మండల ఆర్యవైశ్యులకు, ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘం వారికి బాల సత్యనారాయణ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దమ్మాల విశ్వేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## గిద్దలూరు వైసీపీ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కెపి నాగార్జునరెడ్డిని సన్మానించిన వైకాపా రాష్ట్ర కార్యదర్శి కెవి రమణారెడ్డి



(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, ఫిబ్రవరి 19)
వైసిపి రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన కెవి రమణారెడ్డి గిద్దలూరు వైకాపా ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే కె.పి నాగార్జున రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి బొకే నుంచి శుభాకాంక్షలు అందజేశారు. కేపి నాగార్జునరెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన వారిలో కంభం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వై వెంకటేశ్వరరావు, మంగాపురం సర్పంచ్, ప్రకాష్ రెడ్డి, పాములపాడు సర్పంచ్ పేరం కోదండరామిరెడ్డి ఉన్నారు.

## నావూరు గోపాల్‌రెడ్డి కి నివాళులర్పించిన ఎమ్మెల్సీ పర్వతరెడ్డి

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఫిబ్రవరి 19)
నెల్లూరు నవలాకులతోటలోని విద్యావిహార్ స్కూల్ దగ్గర పెద్దలు నావూరు గోపాల్‌రెడ్డి పెద్దకర్మకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్చార్జ్, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి హాజరై గోపాల్‌రెడ్డి చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ పెర్నెటి కోటేశ్వరరెడ్డి, వైసిపి నాయకులు జనార్ధన్‌రెడ్డి, అభిషేక్‌రెడ్డి, శివలంకి సుధీర్, రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



# రామకూరు దళితుడిది



### కారంచేడు నరమేధం కన్నా కిరాతకమైన హత్య
### హతుడి వంటిపై 36 కత్తి పోట్లు
### హంతకుల్లో మహిళ
### ఊరి పరువు కోసం దళిత యువకుడు బలి
### హత్య చేసి జైలుపాలైన అభాగ్యులు
### ఎస్సీ, ఎస్టీ కోర్టు తీర్పు నేపథ్యంలో
### మీడియాతో దళిత నేత నీలం నాగేంద్ర

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 19)
మాల, మాదిగలు ఊర్లో ఆడపిల్లల వైపు కన్నెత్తి చూడాలంటే భయం పుట్టేలా, వాడ్ని చంపండ్రా మేమున్నాం అని రెచ్చగొట్టిన అగ్ర కులస్తులు బాగున్నారు, వెంటబడి వెంటబడి ప్రేమించిన యువతి మరో యువకుడిని ప్రేమించి పెళ్లి చేసుకుంది, ప్రేమించానని ఇంటికొచ్చిన యువతిని నమ్మిన దళిత యువకుడు బూరగ రత్నబాబు 36 కత్తిపోట్లకు గురై కిరాతకంగా చంపబడ్డాడు. అగ్రకులాల మాటలు నమ్మి హత్య చేసిన ముస్లింలు, కోర్టు యావజ్జీవ శిక్ష విధించడంతో జైలు పాలయ్యారు. హత్యకు గురై భౌతికంగా లేని రత్నబాబు, హత్య చేసి జైలు గోడల మధ్య బతకాల్సిన ఎనిమిది ముస్లింల కుటుంబాలలో అంతులేని దుఃఖం. పరువు హత్యలకు గుణపాఠంగా నిలిచిన కోర్టు తీర్పు. ముస్లిం యువతి ప్రేమించిన దళిత యువకుడు బూరగ రత్నబాబును కిరాతకంగా చంపిన మహిళ సహా 8 మంది ముస్లింలకు కోర్టు యావజ్జీవ శిక్ష విధించడం పరువు హత్యలకు, పరువు హత్యల వెనుకుండే కుట్రలకు గుణపాఠంగా చరిత్రలో నిలిచి ఉంటుందని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు అన్నారు. బుధవారం ఒంగోలులోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నాగేంద్ర మాట్లాడుతూ, హతుడు - హంతకులు అగ్రకుల భూస్వాముల కుట్రలో సమిధలయ్యారన్నారు. జె.పంగులూరు మండలం రామకూరు గ్రామంలో ట్రాక్టర్ డ్రైవరుగా పని చేసే ఎస్సీ మాల కులానికి చెందిన బూరగ రత్నబాబును ముస్లిం యువతి కరిష్మా ప్రేమించానని వెంటపడిందిన్నారు. కరిష్మా మైనర్ కావడంతో పోలీస్ పోలీస్ స్టేషన్లో, పెద్దల్లో పంచాయతీలు జరిగాయన్నారు. కరిష్మా పెద్దల మాట వినక పోవడం రత్నబాబు హత్యకు కారణమయ్యిందన్నారు. మాలపల్లె యువకుడు రత్నబాబు ఊర్లో యువతి కరిష్మాను ప్రేమ పెళ్ళి చేసుకున్నా, మౌనంగా ఉంటే, ప్రతి ఒక్కరూ ఊళ్ళో అమ్మాయిల వైపు చూస్తారని కొందరు అగ్ర కుల భూస్వాములు కుట్ర చేశారన్నారు. తమ ఊరి పరువు కోసం ఇతర గ్రామాల్లో నివాసం ఉండే కరిష్మా బంధువుల్ని రెచ్చగొట్టి, రత్నబాబును చంపించే పథకం వేశారన్నారు. భూస్వాముల కుట్రను అర్థం చేసుకోలేని ముస్లింలు, 2015 ఏప్రిల్ 28న రత్నబాబు ఇంటికెళ్ళి, కరిష్మాతో పెళ్ళి చేస్తామని నమ్మించి, కొత్త బట్టల కోసం షాపింగ్ పేరుతో బయటకు తీసుకెళ్ళారన్నారు. రామకూరు నుంచి బొల్లాపల్లి టోల్ గేటుకి వెళ్ళే దారిలో కాలువ పక్కన చేలల్లో రత్నబాబుపై 9 మంది మూకుమ్మడిగా కత్తులతో దాడి చేసి 36 పోట్లు పొడిచి కిరాతకంగా చంపారన్నారు. హత్య విషయం తెలిసి తాను రామకూరు వెళ్లేంతవరకూ, రత్నబాబు శవం చేలల్లో, ఎస్ఐ, సీఐలు రామకూరు రైతుల గెస్ట్ హౌస్‌లో ఉన్నారన్నారు. తాను వచ్చానని తెలిసి, పోలీస్ అధికారులు హడావుడిగా క్రైమ్ స్పాట్‌కు వచ్చారన్నారు. అప్పటివరకు హంతకులను తప్పించేందుకు, హంతకుల సంఖ్యను తగ్గించేందుకు కుట్ర దారులు మంతనాలు జరిపారన్నారు. తానిచ్చిన ధైర్యంతో రత్నబాబు తల్లి బూరగ ఏసు దయమ్మ పోలీసులకు ఫిర్యాదు చేశారన్నారు.

నాడు రత్నబాబుకు పోస్టుమార్టం చేసిన డాక్టర్ వెంకటేశ్వర్లు నేడు డిఎం, హెచ్‌ఓ గా ఉన్నారన్నారు. కేసు నీరుగార్చాలని చూసిన కుట్రదారుల ఎత్తులు జిత్తులు నెరవేరలేదన్నారు. కసి ఊరోళ్ళది, మసి ముస్లింలది అయిందన్నారు. బాధిత కుటుంబం ధైర్యంగా నిలబడి సాక్ష్యం చెప్పడంతో, కోర్టు 9 మంది హంతకులకు యావజ్జీవ కారాగార శిక్ష విధించిందన్నారు. రత్నబాబును ప్రేమించానని వెంటపడ్డ కరిష్మా మరో యువకుడ్ని పెళ్లి చేసుకుని సంతోషంగా ఉందని, రత్నబాబును చంపమని రెచ్చగొట్టిన అగ్రకుల భూస్వాములు ఏ బాధర బందీ లేకుండా హాయిగా ఉన్నారని, ప్రేమించానని వెంటపడ్డ కరిష్మా ప్రేమను నమ్మి హత్యకు గురైన రత్నబాబు కుటుంబం, అగ్రకుల భూస్వాముల మాటలు నమ్మి హత్యకు తెగబడి, జీవితాంతం జైల్లో గడపనున్న ఎనిమిది మంది ముస్లింల కుటుంబాలలో అంతులేని దుఃఖం నెలకొందన్నారు. రత్నబాబు హత్య కేసులో తీర్పు పరువు హత్యలకు పాల్పడే వారికి, హత్యలకు పురిగొల్పే వారికి హెచ్చరిక అన్నారు.

# అధికారంలో ఉన్నప్పుడు ఏ రోజైనా మిర్చి రైతుల కష్టాలను పట్టించుకున్నారా

### మిర్చి దొంగల బ్యాచ్‌తో రైతుల పరామర్శకు వెళతావా జగన్‌రెడ్డి
### రైతుల కోసం ఎవరి ప్రభుత్వం హయాంలో ఏం చేశారో చర్చకు సిద్ధమా
### తెలుగు సినీ ఇండస్ట్రీలో చైల్డ్ ఆర్టిస్టుల కొరత తీర్చే పనిలో వైసీపీ
### ప్రజలు 11 సీట్లకు పరిమితం చేసినా ఇంకా జ్ఞానోదయం కాలేదు
### టీడీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి




**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఫిబ్రవరి 19)**

జగన్ రెడ్డి కష్టాల్లో ఉన్న మిర్చి రైతులను పరామర్శించేందుకు వెళ్లాడా...డ్రామాలు వేసేందుకు వెళ్లాడా అని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి విమర్శించారు. నిజంగా రైతులను పరామర్శించేందుకు వెళితే అక్కడ ఇచ్చిన నినాదాలేంటి...ఆ డాన్సులేంటి..ఆ చిందులేంటి అని ప్రశ్నించారు సోమిరెడ్డి. అమరావతిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియాతో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి మాట్లాడారు. చివరగా లేళ్ల అప్పిరెడ్డి మనుషులు 14 బస్తాల మిర్చి బస్తాలను ఎత్తుకెళ్లిపోయారంట. మిరప కాయల దొంగలతో జగన్మోహన్ రెడ్డి మిర్చియార్డుకు పోవడం హాస్యాస్పదంగా పేర్కొన్నారు. అమ్మఒడి రాలేదంటూ ఢిల్లీ పబ్లిక్ స్కూలు చిన్నారితో ఒక డ్రామా వేయించారు. ఎక్కడికి వెళ్లినా పేటీఎం బ్యాచ్ తో డ్రామాలు వేయించడమే పనిగా పెట్టుకున్నారు. వైసీపీ పాలనలో మిర్చి రైతులను నల్ల తామర తెగులు నలిపేసింది...కష్టాల్లో ఉన్న రైతులను ఆ రోజు మంత్రులు కానీ, సీఎం కానీ పరామర్శించారా అన్నారు. వ్యసాయ శాఖను జగన్మోహన్ రెడ్డి మూత వేసిన విషయం వాస్తవం కాదా అన్నారు. రాయలసీమ ప్రాంతానికి అత్యంత అవసరమైన బిందు తుంపర్ల సేద్యాన్ని మూలనపెట్టలేదా అన్నారు. 2017-18లో రూ.2300 కోట్ల నిధులతో బిందు తుంపర్ల సేద్యంలో ఏపీని దేశంలోనే అగ్రగామిగా నిలిపామన్నారు. అదే సంవత్సరం వ్యవసాయ యాంత్రీకరణకు కూడా రూ.650 కోట్లు ఖర్చు పెట్టి రైతులకు అండగా నిలిచామన్నారు. నేలకు ఎంతో అవసరమైన సూక్ష్మ పోషకాల సబ్సిడీని 50 శాతం నుంచి 100 శాతంకు పెంచి పూర్తిగా ఉచితంగా ఇచ్చామన్నారు. 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చాక ఈ పథకాలన్నింటిని ఆపేసిన జగన్ రెడ్డికి రైతుల గురించి మాట్లాడే హక్కు ఎక్కడిదని ప్రశ్నించారు. వైసీపీ పాలనలో రైతుల ఆత్మహత్యల్లో ఏపీని దేశంలోనే మూడో స్థానంలో నిలిపారు. జనాభా ప్రాతిపదికన చూస్తే ఏపీదే అగ్రస్థానం అన్నారు. కౌలు రైతుల ఆత్మహత్యల విషయంలోనూ అదే పరిస్థితి. దేశంలో సగటు రైతు అప్పు రూ.74500 వేలుగా ఉంటే ఏపీలో మాత్రం రూ. 2.45 లక్షలు, ధాన్యం కొనుగోలు చేస్తే ఆర్నెళ్లకు కూడా డబ్బులు ఇచ్చిన పరిస్థితి లేదన్నారు. జీవోఎంఎస్ 22 ప్రకారం 2020లో మిర్చికి ఇచ్చిన గిట్టుబాటు ధర క్వింటాలుకు రూ.7 వేలు..2023లోనూ అదే ధర. ఈ రోజు క్వింటాలు మిర్చి రూ.13 వేలు వరకు పలుకుతోంది..రోజుకు రూ.400 నుంచి రూ.500 పెరుగుతోంది. అయినా కూడా మిర్చి రైతులను ఆదుకోవాలని కోరుతూ సీఎం చంద్రబాబు నాయుడు రేపు ఢిల్లీలో కేంద్ర మంత్రులను కలవబోతున్నారు. గతంలో పదేపదే ఢిల్లీ టూర్లు వేసిన జగన్ రెడ్డి ఏ రోజైనా కేంద్రంతో రైతుల గురించి మాట్లాడారా అన్నారు. కేసులు, బెయిళ్లు, జైల్లు తప్ప రైతులు, ప్రజల సమస్యలను ఏ రోజైనా పట్టించుకున్నారా అని ప్రశ్నించారు. 2017లో మిర్చి ధర తగ్గితే రైతులకు క్వింటాలుకు రూ.1500 ఇన్సెంటివ్ ఇచ్చాం..వైసీపీ పాలనలో ఎప్పుడైనా అలా జరిగిందా? ఐదేళ్ల వైసీపీ పాలనలో రైతుల విషయంలో అనేక దారుణాలకు పాల్పడ్డారు . డ్రిప్ ఇరిగేషన్ కు కేంద్ర ప్రభుత్వం 60 శాతం నిధులు ఇస్తుంటే ఆ పథకాన్ని ఏపీలో ఎందుకు ఆపేశారన్నారు. రైతులను నిండా ముంచిన జగన్మోహన్ రెడ్డి ఈ రోజు మిర్చి యార్డుకు వెళ్లి డాన్సులు, చిందులు, డ్రామాలు వేయడం విడ్డూరంగా ఉందని పేర్కొన్నారు. యల్లహంక ప్యాలెస్ నుంచి రావడం,..రెండు రోజులు షో చేయడం..తిరిగి ప్యాలెస్ కు వెళ్లడం..ఇదే జగన్ రెడ్డి రొటీన్ షెడ్యూల్‌గా మారిపోయిందన్నారు. తెలుగు సినీ ఇండస్ట్రీలో చైల్డ్ ఆర్టిస్టుల కొరత తీర్చేందుకు వైసీపీ ప్రయత్నం చేస్తున్నట్టోందని ఎద్దేవా చేశారు. మగోళ్ల అందం గురించి జగన్మోహన్ రెడ్డి వర్ణించడంపై ఆయన పక్కన ఉండే బ్యాచ్ లోనే చర్చ జరుగుతోందంట. భారతమ్మ స్పందించి జగన్ రెడ్డికి మంచి సైకియాట్రిస్ట్ కు చూపితే బాగుంటుందేమో అని సూచించారు. ప్రజలు ముఖం మీద కొట్టి 11 సీట్లకు పరిమితం చేసిన తర్వాత కూడా ఆయనకు ఇంకా జ్ఞానోదయం కాదా? కూటమి ప్రభుత్వం వచ్చి 9 నెలలు కూడా గడవక ముందే జగన్మోహన్ రెడ్డి రోడ్లపైకి వచ్చి డ్రామాలేస్తుంటే ప్రజలే సహించడం లేదన్నారు. ఇలా డ్రామాలు వేయడం కాదు..ఏ విషయంలో అయినా చర్చకు రావాలన్నారు. కరువు పరిస్థితులు నెలకొంటే రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమై కేంద్ర ప్రభుత్వానికి నివేదికలు పంపి రైతులను ఆదుకునే ప్రయత్నాలు చేయాలన్నారు. కానీ గత వైసీపీ ప్రభుత్వంలో కరువు మండలాలతో తమకు సంబంధం లేదని అప్పటి వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి సెలవిచ్చారు. ఆక్వా రైతులు క్రాప్ హాలిడేలు ప్రకటించుకుంటే జగన్మోహన్ రెడ్డికి పట్టలేదన్నారు. టీడీపీ హయాంలో ఐఎస్ఐ మోటార్లను ఉచితంగా రైతులకు అందించే పథకానికి శ్రీకారం చుడితే 2019లో ప్రభుత్వం మారగానే ఆపేశారు. 2014-19, 2019-24 మధ్య, తిరిగి ఇప్పుడు రైతుల కోసం ఎవరు ఏం చేశారనే అంశాలపై చర్చించేందుకు సిద్ధమన్నారు. జగన్మోహన్ రెడ్డి రెడ్డే వస్తారా.. కన్నబాబును పంపుతాడా..లేక చర్చకు కాకాణిని దింపుతాడా, మేం రెడీ అన్నారు. దయచేసి వేషాలు వేసేందుకు రైతుల వద్దకు వెళ్లవద్దని జగన్ రెడ్డికి హితవు పలుకుతున్నామన్నారు.

## ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఘనంగా హిందీ భాషా ఉత్సవాల కార్యక్రమం






**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఫిబ్రవరి 19)**

మండల కేంద్రమైన ఉలవపాడు జివిఎస్ ఎం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం భాసోత్సవాలలో భాగంగా హిందీ భాష ఉత్సవాలు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు భాష యొక్క ప్రాముఖ్యతను హిందీ భాష యొక్క ప్రత్యేకతను వివరించడం జరిగింది. హిందీ సంబంధించి పలు అంశాలను విద్యార్థులు చేత ప్రదర్శింప చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు శివ నాగేశ్వరావు, హిందీ ఉపాధ్యాయులు వివి సుధాకర్ బాబు, రాంబాబు, ఇతర ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## అగ్రికల్చర్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్‌ని కలిసిన కదిరి పార్థసారథి



**(షణ్ముఖ వెలుగు, పామూరు, ఫిబ్రవరి 19)**

ఆచార్య ఎన్ జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ డాక్టర్ ఆర్ శారద జయలక్ష్మిదేవి అధ్యక్షతన బుధవారం గుంటూరు లాంలో ప్రైవేటు వ్యవసాయ కళాశాలల కరస్పాండెంట్‌ల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ప్రైవేటు వ్యవసాయ కళాశాల ల కరస్పాండెంట్స్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రైవేటు వ్యవసాయ కళాశాల ల అభివృద్ధికి అవసరమైన సహాయ సహకారాలు అందించి ప్రైవేటు వ్యవసాయ కళాశాలల అభివృద్ధికి తోడ్పడాలని వైస్ చాన్సలర్ డాక్టర్ ఆర్ శారద జయలక్ష్మిని కోరి తదితర అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో సిఎస్ పురం కదిరి బాబురావు వ్యవసాయ కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ కదిరి పార్థసారథి ,మాజీ మంత్రి, శ్రీకృష్ణదేవరాయ వ్యవసాయ కళాశాల కరస్పాండెంట్ పల్లె రఘునాథరెడ్డి, ఏచెర్ల కళాశాల కరస్పాండెంట్ మూర్తి, ఎన్ యస్ కళాశాల కరస్పాండెంట్ చంద్రమౌళి, జెసి దివాకరరెడ్డి, కళాశాల కరస్పాండెంట్ జానికి రామురెడ్డి, బద్వేల్ కళాశాల కరస్పాండెంట్, తదితరులు పాల్గొన్నారు.

## శివాలయాన్ని సందర్శించిన దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ పానకాలరావు

### శివాలయంలో ప్రత్యేక పూజలు



**(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఫిబ్రవరి 19)**

పొదిలి శ్రీ నిర్మామహేశ్వర స్వామి దేవస్థానంలో రాబోయే శివరాత్రి పర్వదిన సందర్భంగా బ్రహ్మోత్సవ ఏర్పాట్లను దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ పానకాలరావు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివరాత్రి, రథోత్సవ కార్యక్రమాలను ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకొని విజయవంతం చేయాలని ఈవో నర్రా నారాయణరెడ్డికి సూచించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన అర్చకులు, దేవాదాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి చెక్కు అందజేసిన ఎమ్మెల్యే విజయ్‌కుమార్



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 19)**

మద్దిపాడు మండలం నాగన్నపాలెం గ్రామంలో బుధవారం స్వయంపు నరసింహారావుకి రూ.1,24,685ల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను సంతనూతలపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే బి ఎన్ విజయ్‌కుమార్ స్వయంగా వారి ఇంటి వెళ్లి అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మండవ జయంత్ బాబు, గ్రామ పార్టీ అధ్యక్షులు చెరుకూరి శ్రీనివాసరావు, సర్పంచ్ కాకర్ల విజయ్, గట్టినేని అయ్యన్న, దేవబత్తిన ప్రసాద్, మండవ గోపి, పియస్ఆర్ రావిపాటి శ్రీనివాసరావు , నల్లూరి శ్రీనివాసరావు, మార్నెని రాఘవ, మాజీ ఎంపీటీసీ మందపల్లి శ్రీనివాసరావు, ఎస్సి సెల్ అధ్యక్షులు ప్రభాకర్, గడ్డం రవి, నరసింహారావు, ముప్పా రవి, ప్రభాకర్‌రెడ్డి, లాలు, చిలక శ్రీనివాసరావు, మండల నాయకులు, గ్రామ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్ని ఉధృతం చేసిన ఎమ్మెల్యే జూలకంటి

**(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, ఫిబ్రవరి 19)**

ఉమ్మడి కృష్ణ, గుంటూరు పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల సమయం దగ్గర పడటంతో మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఎన్నికల ప్రచారాన్ని బుధవారం ఉధృతం చేశారు. ఉదయం నుండే పార్టీ శ్రేణులతో కలిసి పట్టణంలోని ప్రభుత్వ కార్యాలయాలలో ఉద్యోగులను కలిసి మద్దతు కోరారు.ప్రైవేటు పాఠశాలలు విద్యాసంస్థలు సచివాలయాలు తోపాటు పట్టబద్ధుల ఓటర్లను వ్యక్తిగతంగా కలిసి కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ కు తమ మొదటి ప్రాధాన్యత ఓటును వేసి మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జూలకంటి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ఉపాధ్యాయులను వైన్ షాపులు వద్ద విధులు నిర్వర్తించేలా ఒత్తిడి తీసుకువచ్చి అవహేళన చేశారని అన్నారు. ప్రతి నెల 1వ తారీకు ఉద్యోగులు జీతాలు అందుకున్న దాఖలాలు చాలా తక్కువ అని జీతాలు వస్తే చాలు అనే స్థాయికి ఉద్యోగులను దిగజార్చిన ఘనత గత వైసిపి పాలకులకే దక్కిందన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ దిగజార్చినప్పటికీ ఉద్యోగుల సంక్షేమం కోసం తమ ప్రభుత్వం పని చేస్తూ ఉందని ఆయన అన్నారు. నిరుద్యోగ సమస్యను రూపుమాపేందుకు పారిశ్రామికవేత్తలతో చర్చలు జరిపి పెట్టుబడులు పెట్టించేందుకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అహర్నిశలు పాటుపడుతూ ఉందని అన్నారు. రాజధాని లేని ప్రాంతంగా ఆంధ్రప్రదేశ్ చేసిన ఘనత గత పాలకులదేనని అన్నారు. రాష్ట్ర రాజధాని పునర్నిర్మానానికి ఎన్ డి ఏ ప్రభుత్వం కృషి చేస్తూ ఉందని అన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు అయ్యేందుకు పట్టభద్రులు శాసనమండలి ఎన్నికలలో కూటమి అభ్యర్థికి మద్దతు పలకాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు మద్దిరాల మ్యాని మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావు పట్టణ అధ్యక్షుడు కొమ్మెర దుర్గారావు క్లస్టర్ ఇంచార్జ్ సయ్యద్ అన్వర్ భాష ఎన్డీఏ కూటమి నాయకులు కజ్జం సైదయ్య, జూలకంటి అక్కిరెడ్డి,చిన్న వెంకటరామిరెడ్డి,అనంత రాములు,మాచర్ల వాసు,సంబోజి వేణు,మంజుల అనిల్ వర్మ, మాచర్ల బాబు,క్రాంతి కుమార్,వజ్రం నాయక్,మున్న రాంబాబు యాదవ్,రెడ్యా నాయక్,కొమ్మెరశివ,ఖాజా మొహిద్దిన్ ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## కూటమి ప్రభుత్వంతో రాష్ట్ర అభివృద్ధి



**(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, ఫిబ్రవరి 19)**

మండల పరిధిలోని 16 పంచాయితీలలో 6 కోట్ల నిధులతో గ్రామాలలో సిమెంటు రోడ్ల నిర్మాణం , బీటి రోడ్లు నిర్మాణం కేవలం కూటమి ప్రభుత్వంలో వేయడం జరిగింది. అన్ని పార్టీ మండల కన్వీనర్ మెట్టు శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం మార్కాపురం పట్టణంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పాడి పరిశ్రమ క్రింద జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో గోకుల షెడ్లను 55 లక్షల నిధులతో అన్నీ గ్రామ పంచాయితీలలో నిర్మించడం జరిగినది అన్నారు. అలాగే బోయిద గుంపుల గ్రామ పంచాయితీలో కస్తూరిబా గాంధీ గురుకుల పాఠశాల మంజూరు చేయడం జరిగింది. పైన తెలిపిన పనులన్నియు మా యర్రగొండపాలెం తెలుగుదేశం ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు చొరవతో చేపట్టడం జరిగిందన్నారు. అనంతరం గ్రామ పంచాయితీ సర్పంచులను ఉత్సవ విగ్రహాలుగా చేసి వాలంటరీ వ్యవస్థను (వైసిపి కార్యకర్తలు) నియమించి గ్రామాలలో సర్పంచుల అధికారాలను నిర్వీర్యం చేసింది వైసిపి ప్రభుత్వం కాదా? మా కూటమి ప్రభుత్వము ఏర్పడిన తరువాత సర్పంచులను వారియొక్క అధికారాలను గుర్తించి ప్రతి గ్రామ పంచాయితీలకు నిధులను రెండు దఫాలుగా రూ. 2 కోట్ల రూపాయలను మన పెద్దారవీడు మండలానికి నిధులు విడుదల చేయడం జరిగినది అన్నారు, కానీ ఈ నిధులను సర్పంచులు వైసిపిఅధికారులను ప్రలోభపెట్టి పంచాయితీలో పనిచేసిన గ్రీన్ అంబాసిడర్లకు జీతాలు ఇవ్వకుండా, తాగునీరు బోర్లు రిపేర్లు చేయకుండా, వీధులలో పారిశుధ్య పనులు చేయకుండా, వీధిలైట్లు వేయకుండా, సర్పంచులు వారియొక్క అధికార విధులను పాటించకుండా గతములో మేము (సర్పంచులు) చేసిన పనులకు పెండింగు బిల్లులు ఇచ్చింది కూటం ప్రభుత్వం అని గుర్తు చేశారు. మాజీ ఎంపీపీ చంద్రగుంట్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ గతంలో సర్పంచులు, ఎంపిటిసి లు కొన్ని గ్రామాలలో పనులు చేయకుండానే బిల్లు పెట్టుకొని నిధులు డ్రా చేసుకోవడం జరిగింది. అలాగే కొంతమంది వైసిపి నాయకులు ఫీల్డు అసిస్టెంట్స్ ద్వారా కమీషన్లు వసూలు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ గొట్టం శ్రీనివాస్ రెడ్డి, సర్పంచి ఆకుమల్ల శ్రీనివాసరెడ్డి, మండల పార్టీ యూత్ అధ్యక్షులు పాముల పోలరాజు యాదవ్, నాయకులు పాల అంకయ్య, గొబ్బూరు మాజీ ఎంపిటిసి వెంకటరెడ్డి, నాయకులు వెంకటరెడ్డి, ఎల్లయ్య యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మరింత చేరువై సేవ చేసేందుకు పార్టీ పెడుతున్నా

### - భారత ధర్మరాజు పార్టీ - వ్యవస్థాపక అధ్యక్షుడు ఏ బాలచంద్రుడు

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఫిబ్రవరి 19)**

తనది నెల్లూరు జిల్లా అని, విద్యాభ్యాసం అంత కడప జిల్లాలో చేశానని, నెల్లూరు జిల్లాలో ఆర్టీసీ కండక్టర్‌గా పనిచేసి పదవీ విరమణ చెందడం జరిగిందని, భారత ధర్మరాజు పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఏ బాలచంద్రుడు తెలిపారు. నెల్లూరు జిల్లా జర్నలిస్టు భవన్ ప్రెస్ క్లబ్ నందు బుధవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ఆర్టీసీలో పనిచేసేటప్పుడు ప్రజల కష్ట సుఖాలు తెలుసుకున్నామన్నారు. తాను పదవీ విరమణ చెందిన తర్వాత ప్రజలకు ఏదైనా సేవ చేయాలని అందులో భాగమే తాను పార్టీని స్థాపిస్తున్నట్లు ఆయన తెలిపారు. తాను గతంలో విదేశాలలో కూడా ఉండడం జరిగిందన్నారు. అక్కడ అభివృద్ధికి, భారతదేశ అభివృద్ధికి ఎంతో వ్యత్యాసం ఉందన్నారు. అందులో భాగంగా తాను కొత్తగా పార్టీ ఏర్పాటు చేసి ఎప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించేందుకు ఎల్లవేళలా పాను సిద్ధంగా ఉన్నారన్నారు. కొత్త పార్టీకి సంబంధించి ఇప్పటికే ఎలక్షన్ కమిషన్ కి అన్ని డాక్యుమెంట్లు పంపడం జరిగిందన్నారు. త్వరలోనే తనకు పార్టీ గుర్తు రావడంతోటే ఆంధ్ర ప్రదేశ్ మొత్తం తిరిగి అన్ని నియోజకవర్గాల్లో సమావేశాలు ఏర్పాటు చేసి గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పార్టీ క్యాడర్ను ఏర్పాటు చేసి వారందరికీ పార్టీలో పదవులు ఇచ్చి పార్టీని బలోపేతం చేస్తానన్నారు. ప్రతి ఒక్క కార్యకర్తకు తమ పార్టీలో సభ్యత్వ రుసుము 10 రూపాయలు ఉంటుందన్నారు. ఒక్క విభజన ఆంధ్ర ప్రదేశ్ కాక ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కూడా తన పార్టీని బలోపేతం చేస్తానన్నారు. అందుకు ప్రజలు కూడా తమ పార్టీకి పూర్తిస్థాయిలో మద్దతు ఇచ్చి పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్క పౌరుడు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నూతనంగా పార్టీ ఏర్పాటు చేయబోతున్న దానికి ప్రధాన కార్యదర్శి, కోశాధికారి కూడా ఈ విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు.



# మహిళల భద్రత మనందరి బాధ్యత

## మహిళా ఫిర్యాదులు పరిష్కరించడానికి ఎల్లప్పుడూ సంసిద్ధంగా ఉండాలి

## ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 19)

పోలీస్ స్టేషన్లకు వచ్చే మహిళా పిర్యాదుదారుల పట్ల పాటించవలసిన ప్రవర్తన, ఫిర్యాదుల స్వీకరణ, వాటి సత్వర పరిష్కారంపై మహిళా పోలీస్ సిబ్బందికి జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ దిశా నిర్దేశం చేశారు. మహిళలు, చిన్నారుల భద్రతే లక్ష్యంగా బుధవారం ఒంగోలు పోలీస్ కల్యాణ మండపంలోని అన్ని పోలీస్ స్టేషన్ల మహిళా సిబ్బందితో జిల్లా ఎస్పీ గారు సమావేశం నిర్వహించి పోలీస్ స్టేషన్లకు వచ్చే మహిళా ఫిర్యాదుదారుల పట్ల పోలీసులు ఎలా వ్యవహరించాలనే దానిపై అవగాహన కల్పించి పలు సూచనలు తెలియచేసారు. ప్రతి ఒక్క పోలీస్ స్టేషన్లో ఉమెన్ హెల్ప్ డెస్క్ (మహిళా సహాయక కేంద్రం) వద్ద మహిళా సిబ్బంది ఉండాలని, మహిళలు, బాలలు పోలీస్ స్టేషన్‌కు వివిధ రకాల సమస్యలతో వచ్చినప్పుడు భయపడకుండా వారి ఫిర్యాదులు నిర్భయంగా చెప్పగలిగే వాతావరణాన్ని పోలీస్ సిబ్బంది కల్పించాలని, ఫిర్యాదు చేయడానికి వచ్చిన మహిళలతో మర్యాదగా, గౌరవంగా మాట్లాడాలని, వారిని ప్రత్యేకంగా ఉన్న మహిళా సహాయక కేంద్రం కూర్చోమని చెప్పి, త్రాగటానికి నీరు అందించాలని, వారి సమస్యను ఓపికగా వినాలని, సమస్యలను పరిష్కరించడానికి అన్ని విధాలా ప్రయత్నించాలని సూచించారు. కొన్ని సందర్భాలలో సాక్ష్యాలను సేకరించాలని, వాటిని జాగ్రత్తగా సీజ్ చేయాలన్నారు. ఫిర్యాదులను గోప్యంగా ఉంచాలని, వారి వ్యక్తిగత సమాచారం, కేసు వివరాలను ఎవరితోనూ పంచుకోకూడదన్నారు. పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడానికి వచ్చిన మహిళలు, పిల్లలకు తాగునీరు, వెయిటింగ్ రూమ్ వంటి కనీస సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చూడాలని పోలీస్ అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. మహిళలకు అవసరమైన అన్ని సహాయాలను అందించాలని, వారికి న్యాయ సహాయం, వైద్య సహాయం లేదా ఇతర సహాయం వారికి అందించడానికి సిద్ధంగా ఉండాలన్నారు. మహిళలు మరియు పిల్లల సమస్యలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని, వారి ఫిర్యాదులపై వెంటనే చర్య తీసుకోని, కేసును త్వరగా విచారించి ముద్దాయిలకు శిక్షలు పడేవిధంగా అన్ని చర్యలు తీసుకోవాలని, మహిళల సమస్యలను పరిష్కరించడానికి మేము ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నామని, మహిళల భద్రతకై మనమందరం కలిసి పనిచేయాలని, మహిళలు సురక్షితంగా ఉంటేనే మన సమాజం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. పాఠశాలలు, కళాశాలలో పోలీసు సిబ్బంది వెళ్లి గుడ్ టచ్ ,బ్యాడ్ టచ్, ఆకర్షణ ప్రేమ ప్రభావాలు, బాల్య వివాహాలు, ఈవ్ టీజింగ్ స్వీయ రక్షణలపై అవగాహన కల్పించాలన్నారు. మహిళా సిబ్బంది సంక్షేమం దృష్ట్యా ప్రతి పోలీస్ స్టేషన్ లోనూ ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగిందని, మహిళ సిబ్బందికి ప్రత్యేక మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నామన్నారు. పలు విషయాలపై అవగాహన కల్పించి సిబ్బందికి ఉన్న సందేహాలను నిపుణులు నివృత్తి చేశారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె నాగేశ్వరరావు, డిసిఆర్బి సిఐ దేవ ప్రభాకర్, ఆర్ఐలు రమణరెడ్డి, సీతారామిరెడ్డి, ఒంగోలు టౌన్ మహిళా ఎస్ఐలు రజియా సుల్తాన్, అనిత, కృష్ణ పావని, సువర్ణ, ఆర్ ఎస్ఐ సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.








## అన్నదానానికి రూ.50వేలు విరాళం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 19)

టంగుటూరు మండలం పసుకుదురు గ్రామంలో రాములు వారిచే ప్రతిష్టించబడిన శివాలయంలో శివరాత్రి సందర్భంగా జరిగే అన్నదాన కార్యక్రమానికి 50వేల రూపాయలను ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం ఆధ్వర్యంలో తమ వంతు సహకారంగా అందించారు. ఒంగోలు నగరంలోని ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం కార్యాలయం నందు సంఘ గౌరవ అధ్యక్షులు చెడిపోతు వెంకటేశ్వర్లు చేతుల మీదగా 50 వేల రూపాయలను శివాలయ కమిటీ వారికి అందజేశారు. ఈ కమ్మ సేవా సంఘం సభ్యులు మాట్లాడుతూ హిందూ ధర్మాన్ని కాపాడే క్రమంలో భాగంగా కమ్మ సేవా సంఘం ఆధ్వర్యంలో తమ వంతు సహకారం అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం అధ్యక్షులు మండవ మురలీకృష్ణ, ప్రధాన కార్యదర్శి ఆల హనుమంతరావు, కాట్రగడ్డ రఘు, బాపయ్య చౌదరి, వెంకటనారాయణ, అబ్బూరి నవీన్, దుగ్గినేని వెంకట్రావు, గోగినేని శ్రీను, బొడ్డపాటి వెంకట్, ఆలకూరపాడుకు చెందిన దివి హరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

# దళిత అధికారుల పైనే వేటు

## అగ్రవర్ణ అధికారులపై చర్యలకు శూన్యమేనా

## మిగతా అధికారుల పై కూడా చర్యలు తీసుకోవాలి

## ఎస్సీ, ఎస్టీ జిల్లా సెక్రటరీ సిద్దెల నాసరయ్య డిమాండ్



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, ఫిబ్రవరి 19)

దళితుల మీద ఇంకా వివక్ష జరుగుతున్నది. అగ్రవర్ణాల పెత్తనం రాజ్యమేలుతున్నది. అణగారిన ప్రజలు ఇంకా అట్టడుగునే ఉండాలి అనే అహంకార ధోరణిలో ఉన్న ఈ సమాజంనకు బుద్ధి చెప్పటానికి న్యాయ దేవత కళ్ళు తెరవాలని ఎస్సీ ,ఎస్టీ జిల్లా సెక్రటరీ సిద్దెల నాసరయ్య ఖండించారు. వివరాల్లోకి వెళితే ప్రకాశం జిల్లా, యర్రగొండపాలెం పట్టణం నందు ఇటీవల ఒక స్థలం అక్రమ రిజిస్ట్రేషన్ అయిన సంగతి విధితమే. దీని విషయం లో నాసరయ్య మాట్లాడుతూ యర్రగొండపాలెం టౌన్ నందు ఇటీవల జరిగిన అక్రమ రిజిస్ట్రేషన్‌లో రెవిన్యూ శాఖ, పంచాయితీ శాఖ, సబ్ రిజిస్ట్రార్ శాఖ ఈ మూడు శాఖల పాత్ర వున్నది.అయితే ఈ విషయం లో విచారణ చేపట్టిన సబ్ కలెక్టర్ పూర్తి వివరాలు కూలంకుషంగా పరిశీలన చేసి జిల్లా కలెక్టర్‌కు నివేదించారు. అయితే జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం మండల తహసీల్దార్‌ను, ఒక వీఆర్వోను, సర్వేయర్ ను సస్పెండ్ చేశారు. అయితే సస్పెండ్‌కు బలి అయిన ఈ ముగ్గురూ దళితులే. అయితే ఈ భూమి అక్రమంగా రిజిస్టర్ చేసిన వారిలో కూడా పంచాయతీ సెక్రటరీ , సర్వేయర్ , సబ్ రిజిస్ట్రార్ పాత్ర కూడా వున్నది. ఈ ముగ్గురు అగ్రకుల అధికారులు. ఈ ముగ్గురిని ఎందుకు సస్పెండ్ చేయలేదన్నారు. కారణమేమిటంటే వీరికి ధన బలము, కుల బలము, రాజకీయ బలము అన్నీ వున్నాయి. అందుకే వీరి మీద చర్యలు తీసుకోలేదు అని ఎస్సీ ఎస్టీ ఐక్య వేదిక సెక్రటరీ సిద్దెల నాసరయ్య తీవ్రముగా ఖండించారు. ఇంకా దళితులైన ఈ ముగ్గురు అధికారులను మాత్రమే సస్పెండ్ చేసి, మిగతా అగ్రవర్ణాల వారిని ఎందుకు సస్పెండ్ చేయలేదు ? కలెక్టర్ ఈ విషయమై స్పందించి మరలా విచారించాలని దళిత సంఘాలు, ఎమ్మార్పీఎస్ నాయకులు, సభ్యులు, మాదిగ మేధావుల సంఘం, దళిత మేధావులు కోరుతున్నారు.

# దళితుల మీదనే ఇంతా వివక్షత ఎందుకు ?

## - అగ్రవర్ణాలకు ఒక న్యాయమా - దళితులకు మరొక న్యాయమా

## మిగతా అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలి

## ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి గర్నెపూడి వినయ్ మాదిగ, బీఎస్పీ నియోజవర్గ ఇన్చార్జ్ రాచీటి ప్రసాద్ డిమాండ్



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, ఫిబ్రవరి 19)

దళితుల మీద ఇంకా వివక్ష జరుగుతున్నది. అగ్రవర్ణాల పెత్తనం రాజ్యమేలుతున్నది. అణగారిన ప్రజలు ఇంకా అట్టడుగునే ఉండాలి అనే అహంకార ధోరణిలో ఉన్న ఈ సమాజంనకు బుద్ధి చెప్పటానికి న్యాయ దేవత కళ్ళు తెరవాలని ఎమ్మార్పీఎస్ బీఎస్పీ పార్టీ ఖండించారు. వివరాల్లోకి వెళ్లినట్లయితే ప్రకాశం జిల్లా, యర్రగొండపాలెం పట్టణం నందు ఇటీవల ఒక స్థలం అక్రమ రిజిస్ట్రేషన్ అయిన సంగతి విధితమే. దీని విషయంలో నాసరయ్య మాట్లాడుతూ యర్రగొండపాలెం టౌన్ నందు ఇటీవల జరిగిన అక్రమ రిజిస్ట్రేషన్‌లో రెవిన్యూ శాఖ, పంచాయితీ శాఖ, సబ్ రిజిస్ట్రార్ శాఖ ఈ మూడు శాఖల పాత్ర వున్నది.అయితే ఈ విషయం లో విచారణ చేపట్టిన సబ్ కలెక్టర్ పూర్తి వివరాలు కూలంకుషంగా పరిశీలన చేసి జిల్లా కలెక్టర్ కు నివేదించారు. అయితే జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నిన్నటి రోజున మండల తహసీల్దార్ ను, ఒక వీఆర్వోను, సర్వేయర్ ను సస్పెండ్ చేశారు. అయితే సస్పెండ్‌కు బలి అయిన ఈ ముగ్గురూ దళితులే. అయితే ఈ పాపములో పంచాయతీ సెక్రటరీ రాజశేఖర రెడ్డి సర్వేయర్ వెంకటేశ్వర రెడ్డి, సబ్ రిజిస్ట్రార్ సుల్తాన్ పాత్ర కూడా ఉందని, ఈ ముగ్గురు అగ్రకుల అధికారులు, ఈ ముగ్గురిని ఎందుకు సస్పెండ్ చేయ్యలేదు? కారణమేమిటంటే వీరికి ధన బలము, కుల బలము, రాజకీయ బలము అన్నీ వున్నాయి. అందుకే వీరి మీద చర్యలు తీసుకోలేదని ఎమ్మార్పీఎస్ బీఎస్పీ పార్టీ తీవ్రంగా ఖండించారు. ఇంకా దళితులైన ఈ ముగ్గురు అధికారులను మాత్రమే సస్పెండ్ చేసి, మిగతా అగ్రవర్ణాల వారిని ఎందుకు సస్పెండ్ చేయలేదు ? కలెక్టర్ ఈ విషయమై స్పందించి మరలా విచారించాలని దళిత సంఘాలు, ఎమ్మార్పీఎస్ నాయకులు, సభ్యులు, మాదిగ మేధావుల సంఘం, దళిత మేధావులు కోరుతున్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఫిబ్రవరి 19)

నెల్లూరు సంతపేట రాఘవ కళ్యాణ మండపంలో జరిగిన వైసీపీ యువజన విభాగం నాయకులు దీపు సోదరుడు ఉదయ్ వివాహ వేడుకకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్చార్జ్, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు మజ్జిగ జయకృష్ణరెడ్డి, వైసీపీ జిల్లా యువజన విభాగం అధ్యక్షులు, కార్పొరేటర్ ఊటుకూరు నాగార్జున, ఇతర వైసీపీ నాయకులు పాల్గొన్నారు.



## ఆటోలకు డ్రైవర్ పక్కన సీటు రద్దు



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, ఫిబ్రవరి 19)

మార్కాపురం పట్టణంలోని మార్కెట్ యార్డ్ సమీపంలో పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ సైదుబాబు, రూరల్ సబ్ ఇన్స్పెక్టర్ అంకమ్మరావు సంయుక్తంగా ఆటోల తనిఖీలు నిర్వహించారు. రోజురోజుకి పెరుగుతున్న ప్రమాదాలను అరికట్టేందుకు పోలీసులు చర్యలు తీసుకుంటున్నారు. ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకుంటున్న తరుణంలో ఆటోలో డ్రైవర్ పక్కన అటు ఇటు ఉండే సీట్లను తీపించేశారు. పోలీసులు, డ్రైవింగ్ సీట్లో డ్రైవర్ తప్ప ప్రయాణికులు కూర్చోరాదని, ఆటోలో డ్రైవర్ పక్కన ప్రయాణికులను ఎక్కించుకొని ప్రయాణిస్తే తగిన చర్యలు తీసుకోవలసి వస్తుందని హెచ్చరించారు. ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ చట్ట ప్రకారం వాహనాలను రోడ్లపై నడపాలని సూచించారు. అదేవిధంగా మద్యం సేవించి వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని, మద్యం సేవించి వాహనాలు నడిపితే తగిన మూల్యం చెల్లించుకోవస్తుందని తెలిపారు. అదే రహదారిలో ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనదారులకు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. ఈ తనిఖీలలో పట్టణ,రూరల్ పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# ఛత్రపతి శివాజీ జయంతి కార్యక్రమం

## ఘనంగా నిర్వహించిన వేడుకలు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 19)

ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా పొదిలి మండలం భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ సామాజిక, రాజకీయ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి, వారి సేవలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో ప్రధాన అతిథిగా బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి పాల్గొన్నారు. వారు తమ ప్రసంగంలో, “శివాజీ మహారాజ్ స్వాతంత్ర్య స్ఫూర్తి, న్యాయపరమైన పాలన, సాహసం మనందరికీ ప్రేరణనిస్తాయి. ఆయన జీవితం నుండి మనం చాలా పాఠాలు నేర్చుకోవాలి” అని అన్నారు. పాల్గొన్న వారందరూ శివాజీ మహారాజ్ స్ఫూర్తిని అనుసరించాలని ప్రతిపాదించారు. చత్రపతి శివాజీ మహారాజ్ 17వ శతాబ్దపు మరాఠా సామ్రాజ్య స్థాపకుడు. ఆయన స్వాతంత్ర్య సమరయోధుడు, న్యాయపరమైన పాలకుడిగా గుర్తింపు పొందారు. ఆయన జయంతి ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 19న భారతదేశంలోని వివిధ ప్రాంతాల్లో ఘనంగా జరుపుకుంటారు. ఈ కార్యక్రమంలో బిజెపి పొదిలి మండల అధ్యక్షుడు రమణారెడ్డి ,టౌన్ అధ్యక్షుడు యుద్ధం మహేష్, శ్రీనివాస్‌రెడ్డి, బ్రహ్మయ్య, శ్రీనివాసులు, నాగరాజారావు, నవీన్, భార్గవ నాయుడు, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సిసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు శంఖుస్థాపన



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 19)

ఒంగోలు నగరంలోని భాగ్యనగర్ 4వ లైన్ నుండి పాలిటెక్నిక్ కాలేజీ వరకు 2 కోట్ల రూపాయలతో వేయనున్న సిసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు శంఖుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఒకటిన్నర నెలలోపు ఈ రోడ్డు పూర్తి చేస్తామని తెలిపారు. రోడ్డు నిర్మాణ సమయంలో ప్రజలు కూడా సహకరించాలని కోరారు. పాలిటెక్నిక్ కాలేజ్ణీ నుంచి రెడ్డి హాస్టల్ వరకు సిసి రోడ్డు నిర్మాణానికి 2 కోట్ల రూపాయలు అవుతాయని, దీనిని కూడా త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. డ్రైనేజ్ పనులు కూడా చేపడతామని తెలిపారు. గత ప్రభుత్వం చేసిన పనుల వల్ల బడ్జెట్ లేక ఇబ్బంది పడుతున్నామని, ఒక్కోదానిని చేసుకుంటూ వస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, నగర పాలక సంస్థ కమిషనర్ వెంకటేశ్వరరావు, డివిజన్ కార్పొరేటర్ ఈదర వెంకట సురేష్ బాబు, డివిజన్ అధ్యక్షులు మారుతీరావు, టి. అరుణ, కాంట్రాక్టర్ పవన్, గణేష్, ఇతర తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఫిబ్రవరి 19)

చత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని పొన్నలూరు మండల కేంద్రం లో .రాష్ట్రీయస్వయంసేవక్ సంఘ్ పొన్నలూరు శాఖఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ స్థానిక స్టేట్ బ్యాంక్ నుండి గ్రామ వీధుల్లో సైకిల్ ర్యాలీ విజయవంతంగా జరిగింది. ఎం. వి.చలపతిరావు మాట్లాడుతూ ముస్లింరాజుల పరిపాలనలో హిందువుల పట్ల నిరంకుశంగా మతం మార్పిడి కొనసాగుతున్న సందర్భంగా హిందూ సామ్రాజ్య విస్తరణ కై చత్రపతి శివాజీ చూపిన చొరవతో నేటి దేశం హిందూ దేశంగా కొనసాగుతుందని అన్నారు. భారతదేశాన్ని ప్రపంచంలోనే అగ్రగామిగా ఉంచాలని లక్ష్యంతో ప్రభుత్వం చేస్తున్న కృషికి దేశ పౌరులందరూ మద్దతు ఇవ్వాలన్నారు. ప్రతి పౌరుడు దేశభక్తిని కలిగి, దేశ భద్రతకు పాటు పడుతూ ముందుకెళ్లాలన్నారు. యువత చెడు మార్గంలో కాకుండా హిందూ సమాజం ఉద్ధరణ కోసం పాటుపడుతూ సనాతన సంస్కృతి సంప్రదాయాలను గౌరవించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డం సురేష్, కోటయ్య తదితర స్వయం సేవకులు పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com